



# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :85 16 సోమవారం ఫిబ్రవరి 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari




## పాక్‌పై భారత్ జైత్రయాత్ర

**హైదరాబాద్: ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

T20WC: ICC ఈవెంట్లలో పాక్‌పై భారత్ జైత్రయాత్రను కొనసాగించింది. ఫార్మాట్ ఏదైనా, ప్లేస్ మారినా ఫలితం మారదని నిరూపించింది. కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో దాయాదిని 61 పరుగుల తేడాతో చిత్తు చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన పాక్‌ను 18 ఓవర్లలో 114 రన్స్‌కే కట్టడి చేసింది. బుమ్రా, అక్షర్, వరుణ్, హార్దిక్ తలో 2 వికెట్లు, కుల్దీప్, తిలక్ చెరో వికెట్ తీశారు. వరుసగా 3 విజయాలతో IND సూపర్-8కి చేరుకుంది.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీకి సై

- సీఎంతో భేటీలో మంత్రులు, పార్టీనేతల అంగీకారం
- బడ్జెట్ సమావేశాల తర్వాత ఎన్నికలు
- మార్చి నెలాఖరు నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి
- 'హంగ్' మున్సిపాల్టీలపై సుదీర్ఘ చర్చ
- బీఆర్ఎస్, బీజేపీని నిలువరించేలా వ్యూహాలు
- సీఎంని కలిసిన వడ్డేపల్లి మున్సిపల్ ఫార్వర్డ్‌బ్లాక్ విజేతలు

**హైదరాబాద్‌ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

రాష్ట్రంలో మరో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమ వుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్య నాయకులు ఆమోదం తెలిపారు.

మిగతా 2లో





## రాష్ట్రంలోని అన్నీ తండాల్లో బీటీ రోడ్లు వేయాలని ఆదేశిస్తున్నా

**హైదరాబాద్: ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు. దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు, ఓటమి అన్నింటికీ తానే బాధ్యత తీసుకుంటాననే ఉద్దేశంలో చెప్పానని ఆయన వెల్లడించారు. కానీ దానిని మరోలా అర్థం చేసుకున్నారని తెలిపారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు. ప్రజలు తమకు సేవ చేయడానికి ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అందుకే రాజకీయ నాయకులు పాలకులుగా భావించుకోవద్దని, సేవకులుగానే ఉండాలని అన్నారు.

## ఐఏఎస్ అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం ఓకే

- ఇప్పటికే కేటీఆర్ విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగల్
- ఫార్ములా ఈ-కార్ రేసు కేసు చార్జిషీట్‌కు రెడీ అవుతున్న ఏసీబీ



**న్యూఢిల్లీ : ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) విభాగం రాష్ట్ర ఏసీబీకి అనుమతినిస్తూ సమాచారాన్ని పంపింది. 2023లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహణకు సంబంధించి విదేశీ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.54.88 కోట్లను బదిలీ చేశారంటూ ఏసీబీలో కేసు నమోదైన విషయం విదితమే.ఆ సమయంలో హెచ్ఎండీఏ ప్రత్యేక అధికారిగా ఉన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ తమ సంస్థ ఖాతా నుంచి ఈ డబ్బును విదేశీ కంపెనీకి పంపించడానికి అనుమతించారనే ఆరోపణ ఉంది.

మిగతా 2లో

## ఎంపీలు, ఎమ్మెల్యేలు, సొంత నియోజకవర్గంలోనే ఓటెయ్యాలి

- రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు స్థానికంగా ఓటుండాలి
- హైకోర్టు ఉత్తర్వుల అమలుకు ఎన్నికల సంఘం నిర్ణయం
- ఎక్స్ అఫీషియో ఓటుపై సర్క్యులర్ జారీ




**హైదరాబాద్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక సర్క్యులర్ జారీ చేసింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా తమ పేరు నమోదు చేసుకునేందుకు గతంలో ఉన్న నిబంధనలను సవరిస్తూ తాజా మార్గదర్శకాలు విడుదల చేసింది. లోక్‌సభ, శాసనసభ సభ్యులు మున్సిపల్ చైర్మెన్, మేయర్ ఎన్నికల్లో తమ నియోజకవర్గం పరిధిలోని ఏదైనా ఒక మున్సిపాల్టీలో మాత్రమే ఓటు వేసేందుకు అర్హులు. తాము ఓటు వేయాలనుకున్న కార్పొరేషన్, మున్సిపాల్టీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు నమోదు చేసుకుని ఉండాలి.

మిగతా 2లో

## అసోం సీఎం విద్వేష వీడియోపై 16న సుప్రీం విచారణ

### హిమంతపై ఎఫ్ఐఆర్ నమోదుకు, సిట్ ఏర్పాటుకు సీపీఐ(ఎం), సీపీఐ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ : ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

ఒక మతానికి చెందిన వారిపై విద్వేషాన్ని చిమ్మేలాడ తుపాకీతో గురిపెట్టి కాలు స్తున్నట్టుగా అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మపై వచ్చిన వీడియోపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరపనుంది. ఆ వీడియోకు సంబంధించి శర్మపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం), సీపీఐ నేతల తరపున లాయర్ నిజామ్ పాషా వేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం దానిపై విచారణ జరిపేందుకు ఈ నెల 10న అంగీకరించింది. ఈ నెల 7న అసోం బీజేపీ అఫీషియల్ ఎక్స్ హ్యాండిల్ ఈ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోకు సంబంధించి రాష్ట్ర, కేంద్ర ఏజెన్సీలు ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశం లేనందున స్వతంత్ర ప్రాతపదికన పనిచేసే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం), సీపీఐ కోరాయి. హిమంత బిశ్వ శర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని విజ్ఞప్తి చేశాయి. దీనిపై తీవ్రమైన ఆగ్రహావేశాలు, రాజకీయ పార్టీల ఖండనలు వెలువడడంతో బీజేపీ దీన్ని తొలగించింది.



# ఇరాన్‌లో అధికార మార్పిడి జరగొచ్చు

- మధ్యప్రాచ్య జలాల్లోకి రెండో యుద్ధ విమాన వాహక నౌక
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్


**వాషింగ్టన్ : ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**



ఇరాన్‌లో అధికార మార్పిడి జరగడం మంచిదని, అది జరగవచ్చునని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. అయితే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగే విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. ఉత్తర కరోలినాలోని ఫోర్ట్ బ్రాగ్‌లో ఉన్న సైనిక దళాలను కలుసుకున్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్య చేశారు. మధ్యప్రాచ్య జలాలలోకి రెండో యుద్ధ విమాన వాహక నౌకను తరలిస్తున్నామని అంతకుముందు ఆయన ధృవీకరించారు. ఇరాన్‌లో ఇస్లామిక్ మతాధికారిని పదవీచ్యుతుడిని చేసేందుకు ఒత్తిడి తెస్తారా అని పాత్రికేయులు ప్రశ్నించగా 'అక్కడ అధికార మార్పిడి జరగడం మంచిది. అది జరగవచ్చు. 47 సంవత్సరాలుగా వారు మాట్లాడుతూనేడ మాట్లాడుతూనే ఉన్నారు' అని ట్రంప్ అన్నారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను పదవీచ్యుతిడిని చేసేందుకు తమ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలతో పోలిస్తే ఇరాన్‌లో అధికార మార్పిడి మరింత సంక్లిష్టంగా ఉంటుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇటీవల చెప్పారు. ఇప్పుడు ట్రంప్ కూడా టెహ్రాన్‌లో అధికార మార్పిడిని ప్రస్తావించారు. దీనిని బట్టి చూస్తే ఇరాన్‌లో అయతొల్లా అలీ ఖమేనీని గద్దె దించడానికే అమెరికా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు అర్థమవుతోంది.

## పొత్తుల విషయంలో ఫుల్ క్లారిటీ ఇచ్చిన విజయ్

**హైదరాబాద్:ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**



తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఇప్పటికే అన్ని పార్టీలు ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయాయి. తమిళనాడులో సాధారణంగా డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల మధ్య ప్రధాన పోరు ఉంటుంది. కానీ, ఇప్పుడు రాబోతున్న ఎన్నికలు మరింత రసవత్తరంగా మారాయి. ప్రముఖ సినీ నటుడు విజయ్ తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టడమే దీనికి కారణం. తమిళగ వెట్ర కళగం (టీవీకే) పార్టీని స్థాపించిన విజయ్‌డ అధికార డీఎంకేను కూల్చడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.తాజాగా ఆయన మాట్లాడుతూడ పొత్తులకు సంబంధించి ఫుల్ క్లారిటీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో రెండు ప్రధాన జాతీయ కూటములతో (ఎన్డీయే, యూపీఏ) పొత్తు పెట్టుకోబోమని, స్వతంత్రంగానే ఎన్నికల్లో పోటీ చేస్తామని విజయ్ ప్రకటించారు. తమ పార్టీ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ శక్తిగా అవతరిస్తుందని, సంప్రదాయ పార్టీలైన రెండు వ్యతిరేక పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తుందని ఆయన చెప్పారు. ఎన్నికల తర్వాత కూడా తమ పార్టీ ఏ కూటమిలో చేరబోదని స్పష్టం చేశారు.

## మార్చి 9న స్పీకర్ తొలగింపు తీర్మానంపై చర్చ, ఓటింగ్

**హైదరాబాద్ : ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**



లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాపై ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ, తదుపరి ఓటింగ్ మార్చి 9న జరుగుతుందని, విరామం తర్వాత సభ తిరిగి సమావేశమ వుతుందని కేంద్రపార్లమెంటరీ వ్యవ హారాల మంత్రి కిరణ్ రిజిజు ఆదివారం తెలిపారు. షెడ్యూల్ ప్రకారం.. బడ్జెట్ సెషన్ రెండవ దశ మార్చి 9 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగుతుందని అన్నారు. పలు ముఖ్యమైన చట్టాలు, క్లిష్టమైన బిల్లులపై పార్లమెంటులో చర్చ, ఆమోదం కోసం సమర్పించనున్నట్లు తెలిపారు. మార్చి 9న లోక్‌సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అవిశ్వాస తీర్మానంపై చర్చ ఉంటుందని, పార్లమెంట్ నిబంధనల ప్రకారం తీర్మానంపై మొదటి రోజే చర్చ చేపట్టాలని అన్నారు. చర్చతోపాటు ఓటింగ్ నిర్వహిస్తామని అన్నారు. ప్రతిపక్షం సభ పనిచేసేందుకు అనుమతించకపోతే గిలెటిన్‌ను ప్రవేశపెడతామని, దాంతో వారికే నష్టమని అన్నారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని మాట్లాడేందుకు అనుమతించకపోవడంతో స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

ప్రజావీక్షణం దినపత్రిక

# కిటకిటలాడుతున్న నంది వనపర్తి శివాలయాలు





**- కోరిన కోరికలు తీర్చే నందీశ్వరుడు.**

**-వివిధ గ్రామాల నుండి తండోప తండాలుగా భక్తుల రాక.**

**ఇబ్రహీంపట్నం, 15 ఫిబ్రవరి ప్రజా వీక్షణం**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి ఉపవాస దీక్షను శివ సన్నిధిలో విడిచి శివుని కృపకు పాత్రులు అవుతారు. నంది వనపర్తి గ్రామంలో నందీశ్వర ఆలయం, సిద్దేశ్వర ఆలయం, ఓంకారేశ్వర ఆలయలు ఇలా నంది వనపర్తి గ్రామంలో మూడు శివాలయాలు ఉండటం గ్రామ ప్రత్యేకం అదే కాకుండా గ్రామంలో 101 నందులు కొలువై ఉండటం. అలాగే రెండు కోనేరులు ఉండటం మరింత విశేషం భక్తులతో శివాలయాలు కిటకిట లాడుతున్నాయి. భక్తులు వివిధ గ్రామాల నుండి తండోప తండాలుగా వచ్చి ఉపవాస దీక్షను విరమించుకుంటారు. ఆలయ ప్రాంగణంలో జాతరలు (దుకాణాలు) చిన్నపిల్లలకు ఆడుకునే ఆట వస్తువులు అలాగే యువకులకు తినుబండారాలు, యువతలకు గాజులు అనేక ఇతర వస్తువులతో ఆనందాన్ని కలిగిస్తాయి. ఆదివారం శివరాత్రి పర్వదినాన ఉపవాస జాగారం ముగించుకొని సోమవారం సాయంత్రం ఆ పరమశివుని కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరుగుతుంది. మంగళవారం రోజున ఉదయం 6 గంటలకు రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. ఈ మూడు రోజులు నంది వనపర్తి గ్రామం కోలాహలంగా మారుతుంది. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజన ప్రసాదంతో పాటు పోలీసులు ఎల్లవేళలా భక్తులను పరిరక్షిస్తూ ఉంటారు. వచ్చే భక్తులకు ఆరోగ్య రిత్యా ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మూడు రోజులు నంది వనపర్తి గ్రామం శివమయంగా మారుతుంది.

## భౌరాపురం జాతరకు విచ్చేసిన భక్తులకు ఉచిత మంచి నీటి సరఫరా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ పెంట గ్రామం పంచాయతీ పరిధిలో భౌరాపురం శ్రీశ్రీశ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారి వివాహా మహోత్సవానికి విచ్చేసిన భక్త జనులకు, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా ఉచిత మంచి నీటి సరఫరా ,మిషన్ భగీరథ,గ్రామీణ త్రాగునీటి సరఫరా & పారిశుధ్య శాఖ నుండి అందించడం జరిగిందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా తెలిపారు.



## మహాశివరాత్రి సందర్భంగా వరాల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**మాడుగుల పల్లి ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామంలోని పురాతనమైన శివాలయం వరాల సోమేశ్వరాలయంలో శివుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గుడి అధికారులు గ్రామస్తులు గుడి శాశ్వత చైర్మన్ గజ్జి మధుసూదన్, సర్పంచ్ కూరెల్లి నాగమణి వెంకటా చారి మరియు గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో శివ నామస్మరణ చేస్తూ, శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సోమేశ్వర గార్మిక పరిషత్ పురోహితులు పెన్నా సత్యనారాయణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అన్నదాత గంట యాదయ్య ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నాటి భాస్కర్, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, అన్నదాత యాదయ్య సైదులు వద్ది రామకృష్ణ నాగాచారి వెంకన్న తాళ్లపల్లి మిన్నయ్య నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సూరారం గ్రామంలో 6వ వార్డులో నూతన బోరు ప్రారంభం

### వార్డు సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు

**ప్రజా వీక్షణం/ చిన్న శంకరంపేట ఫిబ్రవరి 15**

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో నీటి సమస్య నేలకోనడంతో శ్రీ నిత్య ఫీడ్ కంపెనీ యజమాన్యం సహకారంతో బోరు మోటర్లు ఆదివారం బిగించి ప్రారంభించారు. దీంతో గ్రామంలో నీటి సమస్య తీరడంతో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు పాలకవర్గం దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక నాగరాజు ఉపసర్పంచ్ రావణ పోయిన మల్లేశం, వార్డు సభ్యులు చిన్న పెంటయ్య యాదగిరి, స్వప్న ఆంజనేయులు ,బిక్షపతి మహేందర్ ,కవిత గోపాల్, యాదగిరి, జ్యోతి మైపాల్, సలవుద్దిన్ , మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## గుడెబల్లూరు మహబూబ్నగర్ నాలుగు లైన్ల హైవే రోడ్డు మంజూరు పట్ల హర్షం

### బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు

**కృష్ణ ప్రజా వీక్షణం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన శనివారం జరిగిన మంత్రి మండలి క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని గుడేబల్లూరు నుండి మహబూబ్నగర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి గాను గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం రూ. 3175 కోట్లు నిధులు మంజూరు తో 80 కిలోమీటర్ల ప్రాజెక్టు మన ప్రాంతాన్ని హైదరాబాద్ గోవా కారిడార్ తో అను సంధానం చేయడం చాలా సంతోషకరమన్నారు. ఇది ప్రయాణ సమయాన్ని తగ్గించి వాణిజ్య ఆర్థిక ప్రగతిని వేగవంతం చేస్తుందన్నారు. ప్రాజెక్టు కృష్ణా మండల ప్రజలకు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన గొప్ప బహుమతి అని బీజేపీ కృష్ణ మండల శాఖ తరపున దేశ ప్రధాని నరేంద్ర మోదీ మంత్రి మండలికి గౌరవ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మోదీ దూరదృష్టి రహదారుల అభివృద్ధికి అంకితభావంతో మా ప్రాంత ప్రగతికి మూలాధారం అవుతున్నాయన్నారు.ఈ అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకొని మన ప్రాంతం మరింత ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దండు రాఘవేంద్ర, కరిమని తిమ్మప్ప, సచిన్ బట్ పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## ఎంపీలు, ఎమ్మెల్యేలు, సొంత నియోజకవర్గంలోనే ఓటెయ్యాలి

రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు మాత్రం స్థానికంగా ఓటు హక్కు కలిగి ఉండటం తప్పనిసరని స్పష్టం చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకపోతే ఎక్స్ అఫీషియో సభ్యులుగా వారు అనర్హులని పేర్కొంది. గతంలో రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు రాష్ట్రంలో తమకు నచ్చిన మున్సిపాల్టీని ఎంచుకుని ఎక్స్ అఫీషియో ఓటు వేసే అవకాశం ఉండేది. స్థానిక ఓటు లేకుండా ఇతర ప్రాంతాల్లో ఓటు వేయడం నిబంధనలకు విరుద్ధమని గతంలో హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలోనే ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఎక్స్ అఫీషియో సభ్యులుగా కొనసాగడానికి అనర్హులు. నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేకుండా వేసే ఓట్లు చెల్లవని ఎస్ఈసీ పేర్కొంది.

మొదటిపేజీ తరువాయి

## రేపు ఏపీలో పర్యటించనున్న బిల్ గేట్స్

**హైదరాబాద్:ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు. ఆదివారం అందిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటలకు బిల్ గేట్స్ సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు.

## శివనామ స్మరణమ్ తో మార్మోగిన ఆలయాలు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం

**చిగురు మామిడి ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

చిగురుమామిడి, మండలాలలో శివరాత్రిని పురస్కరించుకొని శివనామస్మరణముతో మారుమోగిన హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశ్శివాయ ఆలయాలు,.చిగురు మామిడి , శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రేకొండ ,బొమ్మన్న పెల్లి, సుందరగిరి ,రామంచ ,,చిన్నము ల్కనూర్ , శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు, అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్. మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, బోలో శంకరున్ని,వేడుకున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పి టి సి గీకురు రవీందర్, సర్పంచ్ భవాని శివప్రసాద్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి రాజు, చిట్టుమల్ల రవీందర్, పోటు మల్లారెడ్డి, కయ్యం వీరయ్య, లక్ష్మణ్, ఆలయ చైర్మన్ బాకం ఆంజనేయులు, తమ్మిశెట్టి రమేష్, అర్చకులు,భక్తులు, తదితరులు ,పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## జెడ్పీటీసీ, ఎంపీటీసీకి సై

అయితే దీనిపై అధికారికంగా మరోసారి మంత్రివర్గం భేటీ అయ్యి చర్చించి, నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. శనివారం సీఎం ఏ రేవంత్ రెడ్డి అందుబాటులో ఉన్న మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇతర పార్టీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మున్సి పల్ ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేశారం టూ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను సీఎం అభినందించారు. హంగ్ మున్సిపాల్టీల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హంగ్ మున్సిపాల్టీలు బీజేపీ, బీఆర్‌ఎస్‌కు దక్కకుండా చూడాలని ఆదేశించారు. కాంగ్రెస్ ఎడ్జ్‌లో ఉన్న మున్సిపాల్టీల్లో అవసరమైతే ఓ అడుగు వెనక్కి తగ్గి, మిత్రపక్షం అభ్యర్థులకు చైర్మెన్లుగా అవకాశం ఇవ్వాలని సూచించినట్టు తెలిసింది.

మొదటిపేజీ తరువాయి

## ఐఏఎస్ అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం ఓకే

అయితే ఆ సమయంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ అనుమతి ఇవ్వడం వల్లే తాను ఆ డబ్బును ఫార్ములా ఈ-కార్ రేసుకు సంబంధించిన విదేశీ కంపెనీకి పంపించడానికి ఆమోదం తెలిపినట్టు అరవింద్ కుమార్ ప్రభుత్వ కార్యదర్శికి పంపిన లేఖతో పాటు ఏసీబీ జరిపిన విచారణలోనూ తెలిపారు. దీంతో ఈ కేసులో ప్రధాన నిందితుడిగా కేటీఆర్, రెండో నిందితుడిగా అరవింద్ కుమార్, మూడో నిందితుడిగా హెచ్ఎండీఏ సీఈఓ బీఎల్ఎన్ రెడ్డి, నాలుగో నిందితుడిగా విదేశీ కంపెనీని చేరుస్తూ ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. అనంతరం ఈ కేసులో పైముగ్గురు నిందితులను ఏసీబీ క్షుణ్ణంగా విచారించింది. ఇక కోర్టులో చార్జిషీటు వేయడానికి ఇప్పటికే ప్రజా ప్రతినిధి అయిన కేటీఆర్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి రాష్ట్ర గవర్నర్ అనుమతిని ఏసీబీ తీసుకుంది. ఇక కేంద్రంలోని డీఓపీటీ అధీనంలో ఉండే సివిల్ సర్వీసు అధికారి అయిన అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతిని ఇవ్వాలని గత మూడు నెలల క్రితం ఏసీబీ.. ఆ విభాగానికి లేఖ రాసింది. ఎట్టకేలకు అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి డీఓపీటీ నుంచి ఏసీబీకి అనుమతి లభించింది. దీంతో ఈ కేసులో నిందితులపై చార్జిషీటు వేయడానికి డైరెక్టర్ జనరల్ చారు సిన్హా నేతృత్వంలోని ఏసీబీ దర్యాప్తు బృందం నడుం బిగించింది. ఈ వారంలోనే కోర్టులో చార్జిషీటు వేసే అవకాశం ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ తో పాటు ఇతర నిందితులను ఏసీబీ అరెస్ట్ చేస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

## - కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రజా వీక్షణం ఫిబ్రవరి -15**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లతో పాటు ఎన్నికల కోడ్ అమలునేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు (స్రతీవవజవఅఎవ ఝఎ )చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు

# ధర్మ బిక్షంగౌడ్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

## - తెలంగాణ కల్లుగీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి - న్యాలపట్ల రాజు గౌడ్

**కరీంనగర్ ప్రజా వీక్షణం**

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు ధర్మ బిక్షం ఆశయాల సాధించేందుకు ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఉద్యమించాలని న్యాలపట్ల రాజు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున ధర్మ బిక్షం 104వ జయంతి సందర్భంగా బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఆయన చిత్రపటానికిన్యాలపట్ల రాజుగౌడ్,కసిరెడ్డి సురేందర్ రెడ్డిలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాలపట్ల రాజుగౌడ్ మాట్లాడుతూ ఆనాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి అనేక పోరాటాలు చేసిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించి సంచలనం సృష్టించిన వ్యక్తి అని హైస్కూల్లో చేరి జిల్లాలో వందేమాతరం ఉద్యమానికి నాంది పలికిన మహనీయుడని నిజం పై సాయుధ పోరాటం మొదలైన తర్వాత తుపాకీ చేత పట్టి యుద్ధరంగంలోకి దిగారని ఐదు సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపిన చరిత్ర ఆయనది అని పేర్కొన్నారు. రెండుసార్లు శాసనసభ్యునిగా పార్లమెంటు సభ్యునిగా చట్టసభల్లో తన గొంతు పేదలవైపున వినిపించి అనేక సమస్యల పరిష్కారం కోసం ఆయన కృషి చేశారన్నారు. నల్లగొండ జిల్లాలో తొలి విద్యార్థి నాయకుడిగా 1940 సంవత్సరంలో విద్యార్థి హాస్టల్ నిర్వహించిన తొలి వ్యక్తి అన్నారు. కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మ బిక్షం కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించారని దున్నేవానిదే భూమి గీసే వాడిదే చెట్టు అన్న నినాదం ఇచ్చి గీత కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు సాగించిన ఆయన కృషి ఫలితంగానే ఈరోజు ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియా అమూల్యకు తీసుకు రావడం జరిగిందని వారు తెలిపారు. ధర్మబిక్షం రగిలించిన పోరాట స్పూర్తి నేటి తరానికి దిక్షించుగా నిలుస్తుందని ఇలాంటి గొప్ప నాయకుడి ఆశయాల సాధన ముందుండి పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. లిజయంతి కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి కల్లు గీతా పనివారాల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైడిపల్లి రాజుగౌడ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుకసిరెడ్డి మణికంఠ రెడ్డికౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్, చంద్రశేఖర్ గౌడ్, రాహుల్ అరవింద్, సందీప్, రెడ్డి,వినయ్,ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ ధర్మభిక్షం గౌడ్ జయంతి వేడుకలు

**ప్రజా వీక్షణం యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండలం ఆదివారం మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 104 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ బిక్షం తెలంగాణలోని పేద ప్రజల కోసం,గీత కార్మికులకు హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్,గనగాని మల్లేష్ గౌడ్,గుండెగాని ఐలయ్య, నాతి రాజు,రంగ సత్యనారాయణ,లోడి శ్రీను పొన్నగాని జహంగీర్,బొడిగె వెంకన్న,పోతగాని మల్లేష్,రంగ స్వామి,పంజాల కృష్ణమూర్తి,శిగ శ్రీను,మాధ సత్తయ్య,రంగ వెంకన్న,బూడిద రాజు, నర్సయ్య,లోడి రవి,పరకాల వెంకటయ్య,చెరుకు శీను, బబ్బురి శివలింగం,రంగ శ్రీను,చెరుకు విష్ణు,బూడిద శేఖర్,రాగటి మచ్చగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జన్మదినమ్ ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

లంబాడీల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జన్మదిన సందర్భంగా వెల్దండ మండలం గిరిజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు లంబాడా సోదర సోదరీమణులు హాజరయ్యారు



# మహా శివరాత్రి పర్వదినాన





**జమ్మికుంట: ఫిబ్రవరి 15, ప్రజా వీక్షణం**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో విశ్వేశ్వర స్వామి దేవాలయంలో బొమ్మల గుడిలో పండితులు వేణుగోపాల చారి ఆధ్వర్యంలో జరుగును తరలివచ్చిన భక్తులు శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జమ్మికుంటలో గాంధీ చివరస్త దగ్గర దుకాణాలు కిటకిటలాడుతున్నాయి, శివరాత్రి రోజు మనం ఎందుకు నిద్రపోకుండా జాగారం చేస్తాము ఎప్పుడైనా మనసారా ఆలోచించారా సముద్రం మాత్రం జరుగుతుంది ఒకేసారి లోకాలను నాశనం చేయగల భయంకరమైన హాల హాల విషం ఉద్భవించింది ఆ విష జ్వాలలు వ్యాపించడంతో దేవతలు రాక్షసులు అందరూ ప్రాణభయంతో వణికిపోయారు ఆ సమయంలో లోకాన్ని కాపాడడానికి ముందుకు వచ్చిన ఎవరో తెలుసా సాక్షాత్ పరమశివుడు ఎటువంటి సందేహం లేకుండా ఆ మహా విషయాన్ని తన అరచేతిలో తీసుకొని మింగేశాడు కానీ కడుపులోనికి వెళితే సృష్టే అంతమవుతుందని గ్రహించిన పార్వతి దేవి ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా శివుని గొంతును బిగిగా పట్టుకొని ఆ విషయం అక్కడనే ఆగిపోయింది ఆయన కంఠం నీలం రంగుగా మారిపోయింది అలా జన్మించింది ఒక పేరు నీలకంఠుడు విషం మంటలు భయంకరంగా దహిస్తున్నాయి శివుడు స్పృహ కోల్పో కూడదని దేవతలందరూ ఆ రాత్రంతా నిద్రపోలేదు భజనలు చేశారు నమస్మరణ చేశారు ప్రేమతో ఆయనను మేలుకొల్పారు లోకాని రక్షించేందుకు శివుడు భరించిన ఆ బాధను పంచుకోవడానికి చేసిన ఆ దివ్య జాగారమే మనము ఈరోజు ఆచరించిన మహా శివరాత్రి ఆయన చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఆ రాత్రి మేల్కొని శివ నామాన్ని రాత్రి నుంచి తెల్లారి వరకు శివ నామాన్ని జపిస్తారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవాసమితి భవాని భజన మండలి వారి ఆధ్వర్యంలో ఈరోజు పూర్తి సేవ భక్త అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# కంపచెట్ల మరమ్మత్తు పనులను ప్రారంభించిన

## - గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

167వ జాతీయ రహదారి నక్కలపల్లి గేటు నుండి రహదారి ఇరుపక్కల ఉన్నటువంటి కంపచెట్లను గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య ఉపసర్పంచ్ కొత్త రవీందర్ రెడ్డి మరియు మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ స్వామి మరియు గ్రామ పెద్దలఆధ్వర్యంలో గ్రామానికి వచ్చి వెళ్లే ప్రజలకు మరియు గ్రామ ప్రజలకు మూల మలుపు దారులలో యాక్సిడెంట్లు కాకుండా ఉండాలని జెసిబి సహాయంతో ఇరువైపులా ఉన్నటువంటి కంపచట్లను తొలగించే పనిని ప్రారంభించడం జరిగింది. అలాగే కంపచట్లను తొలగించే పనికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ మొట్టే చిన్న నర్సింహా,బండి కమలమహేష్, పి. శంకర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొట్టే శేఖర్, మాజీ వార్డు మెంబెర్ కొమ్మూరి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పెద్దలు బొల్లె ఈశ్వరయ్య, పోలు భాస్కర్ రెడ్డి, కొత్త సురేందర్ రెడ్డి,కొమ్మూరు భాస్కర్ రెడ్డి, మేకల మల్లేష్,వెల్డింగ్ శంకర్, మేకల శ్రీను,విష్ణు, మొట్టే పర్వతాలు తదితర నాయకులు పాల్గొన్నారు.



# 8వ వార్డు అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన కోడెల లలిత గణేష్ యాదవ్ ఎమ్మెల్యే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ పాల్గొన్నారు



# ఘనంగా జిల్లాస్థాయి సీఎం కప్ టేబుల్ టెన్నిస్ పోటీలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-15 ప్రజా వీక్షణం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ సుల్తానాబాద్ మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ ప్రణయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, టేబుల్ టెన్నిస్ క్రీడల వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఈ పోటీలు యువతలో ఉత్సాహాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, ఇక్బాల్, అబ్దుల్ రజాక్,విద్యార్థులు పాల్గొన్నారు..




# అంగరంగ వైభవంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి కల్యాణం

**ప్రజా వీక్షణం**

అటవీప్రాంతంలో వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణం వేద పండితుల మంత్రోత్సరాణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ పల్లికొండ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణన్నీ ప్రతి ఏటా మహా శివరాత్రి రోజున ఘనంగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. మరుసటి రోజున స్వామి వారి జాతర అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించడాం జరుగుతుందని అన్నారు. రేపు జరగబోయే జాతర అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ మహాశివుడి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో,మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,ఆలయ వైస్ చైర్మన్ పుట్కపు మహేష్,ప్రధాన కార్యదర్శి సుర యాదయ్య, భక్తులు పాల్గొన్నారు....





# కల్వకుర్తి మున్సిపల్ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎమ్మెల్యే చైర్మన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరక

**కల్వకుర్తి ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన కోడెల లలిత గణేష్ యాదవ్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ పాల్గొన్నారు



# గౌరిపల్లి తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

## గౌరిపల్లి సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ నాయక్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

తలకొండపల్లి మండల పరిధిలోని గౌరిపల్లి తండాలో (ఆదివారం)సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గౌరిపల్లి సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధించిన సత్యం, అహింస, సేవాభావం ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను మరింత ఉత్సాహంగా జరిపారు.



# పూసాలలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-15 ప్రజా వీక్షణం**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రం పూసాల శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు రుద్రాభిషేకాలు నిర్వహించి భక్తులతో శివనామ స్మరణలో భక్తుల సందడి మధ్య భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు సుఖ శాంతి ఆయురారోగ్యాలు సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు చేశామని ఆధ్యాత్మికత మన సంస్కృతికి పునాది అని పేర్కొన్నారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆనందంగా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూసాల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ డైరెక్టర్లు పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, పెగడ శ్యాంసుందర్, కనుకుంట్ల ప్రమీల, గడ్డం అంజి, గడ్డం శంకర్ గౌడ్, కనుకుంట్ల శ్రీనివాస్,వేగోళం అఖిల్ గౌడ్, బుర్ర సురేష్, ఉస్తేం వినయ్, జూలూరి సాయికిరణ్, వేగోళం వంశీ, పురోహితులు,వెంకటరమణ, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





# వెల్దండ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి

## ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

వెల్దండ మండలం ఈ సందర్భంగా మండలం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి.వేడుకల్లో ముఖ్య అతిథిగా గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఆయన బోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని, సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.సేవ,సత్యం, సమానత్వం ,అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.స్థానిక ప్రజాప్రతినిధులు,సంఘ నాయకులు యువకులు మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ జయంతి ఉత్సవాలు వెల్దండా మండలంలో విశేషంగా నిలిచాయి.



# శ్రీ నాగేంద్ర స్వామి, కాశీ విశ్వేశ్వర స్వాములను దర్శించుకున్న టీఎన్జీవోస్ నాయకులు

**నెక్కొండ 15 ఫిబ్రవరి ప్రజా వీక్షణం**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి, కాశీ విశ్వేశ్వర స్వాములను ఆలయ నిర్మాణ ధాత రామానుజం జగదీశ్వర్ ఆధ్వర్యంలో టియన్జీఓస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, కోశాధికారి పాలకుర్తి సదానందం, సిటీ యూనిట్ అధ్యక్షులు శంకేషి రాజేశ్, ఉపాధ్యక్షులు రజినీకాంత్ వారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. స్వామి వారి అనుగ్రహం తో గ్రామ ప్రజలు, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడి, పంట సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బిక్షమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, పోరండ్ల రామచందర్, గంట అజయ్, బోడుపెల్లి, యాదగిరి, అంబాల రామ్ గోపాల్, నర్సింగోజు వెంకటేశ్వర్లు, అరవింద్, నాగకౌషిక్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




# కబ్జా చేయలేము డబ్బులిచ్చి కొన్నాం ఆధారాలు చూపిస్తూ చావే శరణ్యం అంటున్న బాధితులు

## కోర్టు అనుమతులతోనే ఇంటి నిర్మాణం చేపట్టం

**ప్రజా వీక్షణం**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో నిన్నటి రోజున గ్రామ పంచాయతీ స్థలం కబ్జా చేసి ఇంటి నిర్మణం చేపడుతున్నారని అఖిల పక్ష నాయకులు ఆరోపించగా దానికి ఈరోజు అట్టి గృహ నిర్మాణ బాధితుడు గడ్డం శంకర్ మరియు అతని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.కబ్జా చేసి ఇల్లు కడుతున్నామని కొందరు ఆరోపిస్తున్నారని తను కబ్జా చేయలేదని డబ్బులిచ్చి అట్టి స్థలాన్ని హీరోజి అనే వ్యక్తి దగ్గర కొనుగోలు చేసానని ఆధారాలు చూపిస్తూ కాన్నిటిపర్యంతం అయ్యాడు.తను భూమి కొనుగోలు చేసే సమయంలో అన్ని పేపర్లు చూశానని అట్టి స్థలానికి సంబంధించిన పహానిలు 1960 నుండే హీరోజి తల్లి పేరుపై ఉన్నాయని అందుకే డబ్బులిచ్చి కొనుగోలు చేసానని కబ్జా చేయలేదని అన్నారు.తన జీవితంలో కష్టపడి సంపాదించినా పైసలన్ని ఇంటి నిర్మాణంపై పెట్టనని ఆవేదన వ్యక్తం చేశాడు.తన పేరుపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉందని అలాగే కోర్టు ఇచ్చిన తీర్పు నోటీసుల మేరకే ఇంటి పర్మిషన్ వచ్చిందని ఇవన్నీ తెలియకుండా కొందరు వారి స్వలాభం కొసం తన ఇంటి నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నారని అన్నారు.ఇంటి స్థలానికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని తను ఎటువంటి కబ్జా చేయలేదని డబ్బులిచ్చి కొన్నామని అన్నారు.తనకు ఏ పార్టీతో సంబంధం లేదని అనవసరంగా పార్టీలను మధ్యలోకి లాగి తన ఇంటి నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు.ఇంటి నిర్మాణన్నీ అడ్డుకోవాలని చూస్తే తనకు చావే శరణ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు



# తిరుమలగిరి గ్రామంలో సొంత నిధులతో రెండు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు

## వడ్డెరిగూడెంలో ప్రారంభోత్సవం అయ్యి ఫిల్టర్ వాటర్ తాగుతున్న గ్రామస్తులు

**పెద్దఅడిశర్లపల్లి ఫిబ్రవరి15ప్రజా వీక్షణం**

నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన వేమిరెడ్డి అంతిరెడ్డి కమలమ్మ దంపతులు మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తిరుమలగిరి గ్రామానికి జనరల్ సీటు రావడంతో సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేయడం జరిగింది అందులో భాగంగా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలు కావడం జరిగింది అయినా ఇచ్చిన మాట ప్రకారం తిరుమలగిరి మరియు వడ్డెరగూడెంకి వాటర్ ప్లాంట్ కట్టిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.వాటర్ ప్లాంట్ వడ్డెరిగూడెంలో కట్టించి వాటర్ ఫిల్టర్ ని ప్రారంభం చేయడం జరిగింది. తిరుమలగిరి గ్రామంలో కూడా ఆయన సొంత స్థలంలో వాటర్ ప్లాంట్ ముగ్గు పోసి ఈరోజు భూమి పూజ చేయడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ఫిల్టర్ ని అతి తొందరలో ప్రారంభిస్తానని చెప్పి భూమిపూజ చేయడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లక్షలు ఖర్చు పెట్టి గ్రామానికి అభివృద్ధి చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి మరింత సహకరిస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.









# చికిత్స పొందుతూ చిట్యాల దేవేంద్రమ్మమృత్తి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**



పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని మారేడుమానుదిన్నె గ్రామానికి చెందిన చిట్యాల దేవేంద్రమ్మ ఎ/శీ వెంకటపతి, వయసు 51 సంవత్సరాలు, కులము మంగలి, అను మహిళ తన ఇంట్లో తేదీ 09.02.2026 నాడు రాత్రి 7 గంటల సమయంలో వంట చేసేందుకు గ్యాస్ సిలిండర్ స్టవ్ వెలిగిస్తుండగా ప్రమాదవ శాత్తు అకస్మాత్తుగా మంటలు అంటుకొని దేవేంద్రమ్మకు బలమైన కాలిన గాయాలవగా, వెంటనే ఆమె కుటుంబ సభ్యులు నాగర్కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తేదీ 15.02.206 నాడు ఉదయం అందాజ 8:30 ప్రాంతంలో అట్టి కాలిన గాయాలు నుండి కోలుకోలేక దేవేంద్రమ్మ చనిపోయినదని ఆమె భర్త చిట్యాల వెంకటపతి ఫిర్యాదు మేరకు పెద్దకొత్తపల్లి పిఎస్ ఎస్సై వి సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం.

# శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి హాజరైన - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తలకొండపల్లి మండలం మల్లప్పగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి వార్ల దివ్య కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు ఏమిరెడ్డి పాండురంగ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, డిసిసి నాయకులు గూడూరి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
16 సోమవారం ఫిబ్రవరి 2026
5
www.prajaveekshanam.in

# శివ నామస్మరణంతో మారుమోగిన గ్రామాలు





నెక్కొండ 15 ఫిబ్రవరి ప్రజా వీక్షణం

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పలు గ్రామాలలో కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయాలలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల శివ నామస్మరణముతో మారుమోగాయి. ఆలయాలన్నీ పవిత్ర తీర్థక్షేత్రాలుగా విరసిల్లాయి. తెల్లవారుజామున 5 గంటల నుంచే భక్తులు హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ అనే నినాదాలతో భక్తులు పూజా కార్యక్రమాలు ప్రారంభించి అర్ధరాత్రి వరకు కొనసాగించారు. మండలంలోని పనికర, చిన్నకోర్పోల్ గ్రామంలో ఉన్న కాకతీయుల నిర్మాణ శైలిని ప్రతిబింబించే పురాతన శివాలయం భక్తులు స్వయంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అలాగే పనికర, చంద్రుగొండ, గొల్లపల్లి గ్రామాల మధ్య వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం లో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గొల్లపల్లి యాదవులు సంప్రదాయ బద్ధంగా పెద్ద పట్నం వేయడం విశేషంగా నిలిచింది. నాగారం, పెద్దకోర్పోల్, దీక్షకుంట, చంద్రుగొండ, అప్పలరావుపేట, గ్రామాల పురాతన శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన రామలింగేశ్వర ఆలయంలో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు భక్తి భావంతో నిర్వహించారు. అలాగే నెక్కొండ పట్టణంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో (బొడ్రాయి ప్రాంతం) ఆలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శివనామ స్మరణతో గ్రామాలు మారుమ్రోగగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. మహాశివరాత్రి వేళ నెక్కొండ మండల వ్యాప్తంగా అంతా శివమయం అయ్యింది.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 BNSS (సెక్షన్ 144) అమలు

**మున్సిపల్ పరోక్ష ఎన్నికల దృష్ట్యా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఉత్తర్వులు**

**ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం**

కరీంనగర్, ప్రజా వీక్షణం ఫిబ్రవరి 15



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రేపు (ఫిబ్రవరి 16న) జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ మున్సిపాలిటీల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 దీచీూా (గతంలో సెక్షన్ 144) ఉత్తర్వులను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ముఖ్య నిబంధనలు:**

నిషేధం: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటం నిషేధం. అమలు సమయం: ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 16 ఉదయం 06:00 గంటల నుండి ఫిబ్రవరి 17 ఉదయం 06:00 గంటల వరకు అమల్లో ఉంటాయి. అనుమతులు: ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించాలన్నా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి. చర్యలు: ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మినహాయింపులు: ఈ ఉత్తర్వుల నుండి కింది వారికి మినహాయింపు ఉంటుంది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది మరియు హోంగార్డులు. అంత్యక్రియల ఊరేగింపులు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు. వైద్య అత్యవసర సేవలు (Emergency Services). సమర్థ అధికారి నుండి ప్రత్యేక అనుమతి పొందిన వ్యక్తులు/బృందాలు. మున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ కోరారు.

## శివ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకున్న మొగుళ్లపల్లి ఎస్సై బోనగాల అశోక్

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి. 15 ప్రజా వీక్షణం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో శివ చిన్న కేశవ స్వామివారిని దర్శించుకున్న మొగుళ్ళపల్లి ఎస్సై బోనగాన అశోక్ మరియు దేవస్థానం చైర్మన్ మంద రవీందర్ గౌడ్. మహాశివరాత్రి. సందర్భంగా వారు మాట్లాడుతూ. శివ పార్వతి కృప కటాక్షములు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని పాడిపంటలు బాగుండాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని సంకల్పాన్ని వేడుకున్నారుని తెలిపారు.



## మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్**

ప్రజా వీక్షణం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15

రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) నిబంధనల మేరకు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన సోమవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ముందుగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో కౌన్సిల్ సమావేశ మందిరంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.. అనంతరం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, అధికారులు శ్రీనివాసాచారి, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.




## చిన్మయ మిషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా రుద్రాభిషేకము

కరీంనగర్ లీగల్ ప్రజా వీక్షణం

కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో పవిత్రమైన రుద్ర హోమము , రుద్రాభిషేకము, రాత్రి శివ కళ్యాణము, లింగోద్భవ హారతి ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో 108 హిందూ దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ అక్షయ చైతన్య ఆధ్వర్యంలో శాస్త్రోక్త విధానాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ అక్షయ చైతన్య మాట్లాడుతూ, చిన్మయ మిషన్ స్థాపనకు 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా అమృత ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క హిందువు కనీసం ఐదు భగవద్గీత శ్లోకాలు చదవాలనే ఉద్దేశంతో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో గీతా పంచామృతం అనే పుస్తకాన్ని అందరికీ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు పాల్గొన్న భక్తులందరికీ కూడా ఈ పుస్తకాన్ని ఉచితంగా అందజేయడం జరిగింది. అమృత రథయాత్ర ఒక సంవత్సరం పాటు దేశమంతా పర్యటిస్తూ, వచ్చే మే 29న కరీంనగర్‌కు రానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ ప్రధాన కార్యదర్శి గజవాడ శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు నలుమాసు సుదర్శన్, సంయుక్త కార్యదర్శి రాచకొండ రజనీకాంత్ , కార్యవర్గ సభ్యులు గరిపెల్లి చంద్రం, కోశాధికారి అంచురి అరుణ, గజవాడ శ్రీదేవి, మహిపాల్ , వైకుంఠం, అరబిందమ్మ , తోడుపునూరి తిరుపతి ,మంజుల, మునీందర్, మహేష్ గౌరవాధ్యక్షులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహా శివరాత్రి పండుగ సందర్బంగా పలు శివాలయాల్లో సేవలు

**భక్తులకు మజ్జిగ పంపిణి చేసిన దోసపాటి బ్రదర్స్**

**మణుగూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

ప్రజా వీక్షణంపతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం గుట్టమల్లారంలో వెంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆదివారం మణుగూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిన కార్యక్రమం,దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్లు దోసపాటి నాగేశ్వరరావు, దోసపాటి పిచ్చేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు..మహా శివరాత్రి సందర్బంగా శివ పార్వతుల కళ్యానానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. అత్యంత వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి పార్వదినాన రాత్రి శివ పార్వతుల కళ్యాణం జరుగుతుందని స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచేయుచున్న సందర్బంగా భక్తుల సౌకర్యారార్థం మజ్జిగ ఏర్పాటు చేసారు.. ఈ కార్యక్రమంలో న్యాయవాది గురు కృష్ణ, మచ్చా వెంకటేశ్వర్లు, నరసింహారావు, రమేష్, సంక శ్రీనివాసరావు, శేషు, ల్యాబ్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.. అనంతరం పాత మణుగూరు, శివలింగాపురం గ్రామంలో వెలిసిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నాయరా పెట్రోల్ బంక్ అధినేత మార్తి శ్రీనివాస్, రమేష్, వెంకట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు




## సాయి ఆశ్రమానికి చేయూత

జమ్మికుంట: ఫిబ్రవరి 15, ప్రజా వీక్షణం

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన బండ వెన్నెల, విష్ణువర్ధన్ రెడ్డి గార్ల కుమారుడు బండ విహాన్ మూడవ జన్మదినోత్సవాన్ని, శివరాత్రి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని, మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమానికి 10000 రూపాయల విలువగల రెండు వాల్ ఫ్యాన్లు, 40 మగ్గులు, రెండు కూలింగ్ మినరల్ వాటర్ క్యాన్లు,రెండు వాటర్ పైప్, రెండు టార్చ్ లైట్లు. 25 కిలోల శ్రీ బియ్యం వితరణ చేయడం జరిగింది. ఈ యొక్క సహకారం జమ్మికుంట పట్టణానికి చెందిన అమీ గోజు ఫ్రెండ్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగింది . ఇలాంటి సహకారం అందించిన అమి గోజు ఫ్రెండ్స్ క్లబ్ జమ్మికుంట వారి మిత్ర బృందానికి, బండ వెన్నెల విష్ణువర్ధన్ రెడ్డి గార్లకు మా మానసిక దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ సూత్రపు బుచ్చి రాములు గారు తెలిపారు





## పోతుగల్లు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**- కళ్యాణ మహోత్సవానికి హాజరైన సర్పంచ్ ఎలిగేటి తిరుపతి**

మొగుళ్ళ పల్లి ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరిగింది. శివపార్వతుల కళ్యాణానికి గ్రామంలోని స్వర్ణకారుడు లక్కాపూరి రమేష్ పుస్తెలు, మట్టెలను తీసుకురాగా..దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆ శివపార్వతుల అనుగ్రహంతో ప్రజలంతా కలకాలం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడిపంటలతో, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలిగేటి సులోచన-సమ్మయ్య దంపతులు దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా..గ్రామంలోని ప్రజలంతా తండోపతండాలుగా తరలివచ్చి భోజనం చేసి అన్నదాత సుఖీభవ అంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లెపల్లి శశికళ-వీరన్న గౌడ్ దంపతులు, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి సులోచన-సమ్మయ్య దంపతులు, దేవాలయ కమిటీ అర్చకులు శ్రీధరాచార్యులు, రామానుజాచార్యులు, గ్రామ ఉప సర్పంచ్ రేణికుంట్ల రవి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# ప్రెస్ యూనియన్ అశ్వాపురం నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షులు గా కల్లూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా గడకారి రామకృష్ణ
- జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం: గౌరవ అధ్యక్షులు కూరపాటి చలపతిరావు

**(ప్రజా వీక్షణం) ఫిబ్రవరి 15, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల ప్రెస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక విలేకరుల సమక్షంలో జరిగిన సమావేశంలో ప్రెస్ యూనియన్ నూతన బాధ్యులను ప్రకటించారు. ప్రెస్ యూనియన్ అశ్వాపురం నూతన కార్యవర్గ వివరాలు: గౌరవ అధ్యక్షులు: కూరపాటి చలపతిరావు( మరో ఉదయం)అధ్యక్షులు: కల్లూరు నరసింహారావు( దిశ పవర్)ఉపాధ్యక్షులు: షేక్. నయీమ్( నేటి కేసరి)ప్రధాన కార్యదర్శి: గడకారి రామకృష్ణ( తొలి వార్త) కోశాధికారి: రామగిరి ఏకాంబరం(తెలంగాణం),సహాయ కార్యదర్శి: కొల్లి నాగేశ్వరరావు( మెట్రో ఈవెనింగ్)ప్రచార కార్యదర్శి: జిల్లేపల్లి ప్రకాష్ చారి( నినాదం)కమిటీ సభ్యులు: గద్దల నాగేశ్వరరావు( మనస్సాక్షి గొంతుక ), సున్నం నరేష్( డిడి 9 వార్త), గద్దల గౌతమ్( మీ వార్త), బేతం రాము (నమస్తే వార్త), జూపల్లి ధ్రువ కుమార్( న్యూస్ 1).ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కూరపాటి చలపతిరావు మాట్లాడుతూ.. జర్నలిస్టులందరూ ఐకమత్యంతో ఉండి వృత్తిపరమైన విలువలను కాపాడాలని సూచించారు. అనంతరం అధ్యక్షులు కల్లూరి నరసింహారావు మాట్లాడుతూ.. అశ్వాపురం మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ ఫలాలు ప్రతి విలేకరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.కార్యవర్గ ఎన్నిక





అనంతరం నూతన సభ్యులకు పలువురు మండల నాయకులు, తోటి జర్నలిస్టులు శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజా వీక్షణం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15**



వేములవాడ మహా శివరాత్రి జాతర, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం (ఈ నెల 16వ తేదీ) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అధికారులు అందరూ వేములవాడ మహా శివరాత్రి జాతర, ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**ప్రజా వీక్షణం చండూరు మండలం ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినాలలో ఒకటి.ఈ రోజు భక్తులు ఉపవాసం ఉండి,రాత్రంతా జాగారం చేసి, పరమేశ్వరుడైన శివుని ఆరాధిస్తారు.దేశవ్యాప్తంగా ఆలయాలు కిటకిట లాడాయి.పురాణాల ప్రకారం శివరాత్రి రోజు శివపార్వతుల కల్యాణం జరిగినట్లు విశ్వాసం.మరికొందరు శివరాత్రి రోజు శివుడు లింగరూపంలో ప్రత్యక్షమైనట్లు నమ్ముతారు. ఉపవాసం,జపం,ధ్యానం ద్వారా పాప విమోచనం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తున్నారు. నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి మున్సిపల్ కేంద్రంలోని శ్రీ భవాని శంకర్ ఆలయంలో ప్రధాన పూజారి మన్న తిరుపతయ్య ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి అభిషేకాలు నిర్వహించడం జరిగింది.మార్కండేశ్వర ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు పూజలు,అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఇక్కడ క్షేత్రం లోని స్వామివారిని దర్శించుకుంటే కాశీలోని కాశీ విశ్వేశ్వరుని దర్శించుకున్న పుణ్యము కలుగుతుందని పురాణాలు తెలుపుతున్నాయి.రాత్రి భవాని శంకర్ ఆలయంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణం నిర్వహించడం జరిగింది. సంతాన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో వడ్డేపల్లి సుబ్బయ్య, బొమ్మగాని కృష్ణయ్య, కుంభం లక్ష్మణరావు, కల్లెట్ల మారయ్య,గన్నవరం నాగరాజు,కల్లెట్ల సురేష్ వడ్డేపల్లి మహేష్,కల్లెట్ల శంకర్, మాధగోని శీను తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు









# మహాశివరాత్రి సందర్భంగా భక్తుల తో కిటకిలాడిన శివాలయాలు

**, శంకర్ పల్లి; ఫిబ్రవరి 15.**

మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం శంకర్ పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివాలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి ఉపవాసాలు ఉన్న భక్తులు సాయంత్రం వేళ దేవాలయానికి చేరుకొని మరగత శివలింగానికి పూజలు నిర్వహించారు. అలాగే శంకర్ పల్లి గంజి రోడ్ లో ఉన్న శ్రీ విఠలేశ్వర హనుమాన్ దేవాలయంలో వెలసిన స్పటిక లింగ రూప శ్రీ కాశీ విశ్వనాథ్ స్వామివారికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో ఉన్న శివలింగానికి భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు దేవాలయం కమిటీ వారు పండ్లను ఉచితంగా సాయంత్రం వేళ పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీ జ్యోతి, భీమ్ భరత్ బ్రహ్మ ముహూర్తంలో చందిప్ప గ్రామంలో తెలిసిన మరకత శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి కూడా మరకత శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.





# శివనామ స్మరణతో మారురోగిన శివాలయాలు

వెండి కొండకు భారీగా తరలివచ్చిన భక్తులు

చైర్మన్ మడపతి నరేందర్


ఈవో రామ శర్మ. మోహన్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు

తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు భక్తులతో కిటకిడేలాడిన వెండికొండ సిద్దేశ్వర ఆలయం

**శంషాబాద్. ఫిబ్రవరి 15. ప్రజా వీక్షణం.**



మహాశివరాత్రి సందర్భంగా శంషాబాద్ లోని శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మారు మ్రోగాయి . హిందువులు అత్యంత పవిత్రంగా భావించే మహాశివరాత్రి సందర్భంగా శంషాబాద్ సర్కిల్లోని వెండికొండ సిద్దేశ్వర ఆలయం. రెడ్డి బస్తీలోని నాగ లింగేశ్వర ఆలయం . శాతం రాయి లోని శివాలయం. పెద్ద గోల్కొండ భగీరథ శివాలయం. పెద్ద తూప్రా లోని శివాలయం పెద్ద షాపూర్ లోని శివ రామాంజనేయ దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు అద్భుతంగా నిర్వహించారు. ఉదయం నుండి ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఉపవాస దీక్ష విరమించడానికి వేల సంఖ్యలో తరలివచ్చారు . వెండికొండ సిద్దేశ్వర ఆలయం వద్ద భక్తులు బారులు తీరి స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ మడపతి నరేందర్. దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారులు రామశర్మ. మోహన్ రావుల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు చేశారు. శంషాబాద్ పట్టణం తో పాటు హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల నుండి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ పళ్ళు పంపిణీ చేశారు. ఉపవాస దీక్ష విరమించే వారికి వివిధ రకాల పండ్లను అందజేశారు. ఆలయ పరిసరాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.



# గగన్ పహాడ్ లో స్పటిక లింగాన్ని దర్శించుకున్న మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి న్యాయవాది పగుడాల సిద్ధేశ్వర్

**శంషాబాద్ ఫిబ్రవరి 15. ప్రజా వీక్షణం**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ లో ఉన్న స్పటిక లింగాన్ని నగర మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదివారం దర్శించుకున్నారు. శంషాబాద్ కు చెందిన ప్రముఖ న్యాయవాది పగుడాల సిద్దేశ్వర గౌడ్ కుటుంబ సభ్యులు ఆమెకు స్వాగతం పలికి ఆమెతో పాటు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జగన్ పహాడ్ లో ఉన్న శివాలయంలో వెలసిన స్పటిక లింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన అత్యంత పవిత్రమైన స్పటిక లింగానికి పూజలు చేయడం స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని విజయలక్ష్మి పేర్కొన్నారు.



# ప్రజలందరికీ ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజ్

పెద్ద తూప్రా తండ సర్పంచ్ బిక్యా నాయక్ ఆధ్వర్యంలో వైభవంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**శంషాబాద్. ఫిబ్రవరి 15. ప్రజా వీక్షణం.**

లంబాడాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రజలందరికీ ఆదర్శప్రాయం అని శంషాబాద్ మండలం పెద్ద తూప్రా తండా సర్పంచ్ ముడవత్ బిక్యా నాయక్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని పెద్ద తూప్రా తండ గ్రామపంచాయతీ ఆవరణలో జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రజలందరికీ ఆదర్శమని అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని బిక్యా నాయక్ పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సమాజశీ మంచి కోసం సేవాలాల్ మహారాజ్ కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవింద్. గ్రామ కార్యదర్శి సమత. గ్రామపంచాయతీ సభ్యులు వి. రాము. కె. సాలి. మౌనిక భాస్కర్. ఎం రవి. కే రమేష్. శైలజ. బుజ్జి. లక్ష్మణ్. మాజీ సర్పంచ్ అస్లీ రాములు నాయక్. మాజీ ఉపసర్పంచ్ సాత్విక నాయక్. రాంజీ. రెడ్యా నాయక్. మున్యా. దస్రు. లంబాడ యువజన సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటా

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 15:(ప్రజా వీక్షణం).**

జగిత్యాల లో కౌన్సిలర్ గా గెలుపొందిన సమిండ్ల వాణి, అడువాల జ్యోతి పేర్లను చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదంచాను...వీరిద్దరికీ కాంగ్రెస్ పార్టీతో పని చేసిన అనుబంధం ఉంది, ఇద్దరు బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆడబిడ్డలు.జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించా.నా రాజకీయ ప్రత్యర్థి అయిన జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ కండువా వేసుకోకుండా ఇండిపెండెంట్ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు.మాది మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబమే., మా తాతలు కాంగ్రెస్ నుండి ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా పని చేశారు.జగిత్యాల పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో పని చేస్తున్న.మున్సిపల్ ఎన్నికల సమయంలో జగిత్యాల లో జరిగిన పరిణామాలన్ని ఇంచార్జ్ బసవరాజు సారయ్య అధిష్టానానికి నివేదికలు పంపించారు.సోమవారం రోజు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక ఉన్న నేపథ్యంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటాను. నేను సూచించిన ఇద్దరిలో ఎవరిని ఒకరిని ఎంపిక చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు గెలుపొందిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS 7
16 సోమవారం ఫిబ్రవరి 2026
www.prajaveekshanam.in

# జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు బల్దియా కార్యాలయం ముస్తాబు

## చైర్ పర్సన్ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన మున్సిపల్, పోలీస్ అధికారులు

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 15:(ప్రజా వీక్షణం).**

సోమవారం ఉదయం 10 గంటల లోపు చైర్ పర్సన్ పోటీలో ఉండే అభ్యర్థి బీఫారం సమర్పించాలి..ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం..ఈఎక్స్ ఆఫీషియో సభ్యులుగాఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణకాంగ్రెస్ అభ్యర్థి పేరు సీల్డు కవర్ లో ఉంచిన అధిష్టానం..కాంగ్రెస్ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిని ఎంపిక చేసిన ఏఐసిసి పరిశీలకులు సంపత్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. కాంగ్రెస్ చైర్ పర్సన్ ఎవరు అయితే వారు ఎమ్మెల్యే, మాజీ మంత్రి వర్గం కౌన్సిలర్లు, స్వతంత్ర అభ్యర్థులు వారికే ఓటు వేయాలని అధిష్టానం అల్టిమెటం..







# బైక్ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికీ మేము సైతం మిత్ర మండలి ఆర్థిక సహాయం

**(ప్రజా వీక్షణం) ఫిబ్రవరి15, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం..మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా..మణుగూరు మండలం సమితి సింగారం గ్రామ పంచాయతీ మణికంఠ నగర్ ప్రాంతానికి చెందిన... ఇరప సుధీర్ (21) సంవత్సరాలు.. ఆదివారం జరిగిన..బైక్ యాక్సిడెంట్లో మరణించాడు...వీరిది నిరుపేద కుటుంబం ఇది తెలిసి..మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా సుధీర్ కుటుంబ సభ్యులకు 3000/- రూపాయలు దహన సంస్కారాల కోసం అందచెయ్యడం జరిగింది..ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్, ట్రస్ట్ సభ్యులు పి. జగన్ మోహన్, తమ్మిశెట్టి వాసు,కీ!! శే!! దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ వైకుంఠ రథం డ్రైవర్ షఫీ తదితరులు పాల్గొన్నారు..



# సంకటహరణ హనుమాన్ దేవాలయం లో ఘనంగా శివరాత్రి పూజలు

**నార్సింగి: ప్రజా వీక్షణం**

నార్సింగి సంకటహరణ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో శివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. ఓంకారేశ్వర స్వామి వార్ల అభిషేక కార్యక్రమం కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ,ప్రాంగణమంతా ఉపవాస దీక్షలతో వున్న భక్తులతో కిటకిట లాడింది. కళ్యాణ మహోత్సవం సాయంకాలము 7 గంటలకు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.





# బీజేపీ-బీఆర్ఎస్ పొత్తు మాత్రమే ఆప్షన్!?

**ప్రజా వీక్షణం బ్యూరో హైదరాబాద్ న్యూస్ (ఫిబ్రవరి 15):**

ఎన్నికల ఫలితాలు చూస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అనివార్యమని కనిపిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విశ్లేషించారు. ఆమెకే కాదు తెలంగాణ రాజకీయ పరిణామాలను గమనిస్తున్న వారికి వచ్చే ఎన్నికల నాటికి ఒకటే సీన్ ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే బీజేపీ, బీఆర్ఎస్ పొత్తులు.

**ఉత్తర తెలంగాణలో మారుతున్న సమీకరణాలు**

ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న ఉత్తర తెలంగాణలో ఇప్పుడు సీన్ వేగంగా మారుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్, నిజామాబాద్ వంటి కీలక ప్రాంతాల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించుకోగా, బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోయింది. కేడర్ చెల్లాచెదురవ్వడం, ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్ లేదా బీజేపీ వైపు చూడటంతో బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతోంది. ఈ ఖాళీని బీజేపీ భర్తీ చేస్తూ ఉండటంతో, కాంగ్రెస్‌ను ఒంటరిగా ఎదుర్కోవడం బీఆర్ఎస్‌కు కష్టతరంగా మారుతోంది. బీజేపీతో కలిస్తేనే గట్టి పోటీ ఇవ్వగలరు అనే రాజకీయం వచ్చింది.

**దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ హవా**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దక్షిణ తెలంగాణలో తిరుగులేని శక్తిగా అవతరించింది. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత బిగించింది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల ప్రభావం, పట్టణాల్లో అభివృద్ధి నినాదంతో కాంగ్రెస్ దూసుకుపోతోంది. ప్రతిపక్ష ఓట్లు చీలిపోతే అది కాంగ్రెస్‌కు మరింత మేలు చేస్తుందని బీజేపీ–బీఆర్ఎస్ భావించి ఎన్నికలకు ముందు అయినా పొత్తులు, కలసి పోటీ చేయడానికి రెడీ అయ్యే అవకాశం ఉంది.

**చివరికి బీఆర్ఎస్ ఎదుట ఉండే ఆప్షన్ అదొక్కటేనా?**

బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం గ్రేటర్ హైదరాబాద్ , ఉమ్మడి మెదక్ జిల్లాలోనే గట్టి ప్రభావం చూపిస్తోంది. పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నడూ లేని విధంగా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులు, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలు వంటి అంశాలు పార్టీ నేతలను ఆత్మరక్షణలో పడేశాయి. ఇలాంటి సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో చేతులు కలపడం వల్ల రాజకీయంగానే కాకుండా, వ్యక్తిగతంగా కూడా కొంత ఊరట లభిస్తుందని గులాబీ బాస్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ రాజకీయ వ్యూహాలు ఎప్పుడూ అంచనాలకు అందవు. గతంలో బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన, ఇప్పుడు మారుతున్న రాజకీయ ముఖచిత్రాన్ని బట్టి తన పంథాను మార్చుకునే అవకాశం ఉంది. ఒకవేళ బీజేపీ–బీఆర్ఎస్ పొత్తు కుదిరితే, అది రాష్ట్రంలో త్రిముఖ పోటీని ద్విముఖ పోటీగా మారుస్తుంది. తద్వారా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసి, కాంగ్రెస్‌కు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది.

# మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రభుత్వ ప్రతినిధిగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజా వీక్షణం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15**

మహా శివరాత్రి సందర్భంగా భీమేశ్వరాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా మంత్రి గా దక్షిణ కాశి వేములవాడ లో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది..వేములవాడ ప్రాముఖ్యత కలిగిన దేవాలయం..ఆనాడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేశాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మంత్రులు శాసన సభ్యుడు చొరవ తో వేములవాడ ఆలయం అభివృద్ధి చేస్తున్నాం.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాల,తో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్న..రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయం ,సమ్మక్క సారలమ్మ ఆలయం పేదల దేవుడు ప్రజల విశ్వాసం తో ప్రభుత్వం ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తుంది..పేదల పట్ల ప్రభుత్వం సానుకూలత గా ఉందని చెప్పడానికి వేములవాడ సమ్మక్క సారలమ్మ ఆలయాల అభివృద్ధి వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని స్వామివారిని కోరుకుంటున్న..ఆది శ్రీనివాస్ ,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యేమహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలువేములవాడ పరమ శివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు మహా శివరాత్రి సందర్భంగా వేములవాడ లో ఉత్సవాలు జరుగుతున్నాయి..రాష్ట్ర ప్రభుత్వం నుండి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా సతి




సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు..వేములవాడ లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.. భీమేశ్వర ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది..వేములవాడ రాజన్న ఆలయం దక్షిణ కాశి గా పేరు గాంచింది.. లక్షలాది మంది భక్తుల విశ్వాసం ఉండేలా 150 కోట్ల రూపాయల తో 4 ఎకరాల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.. ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి మంత్రులు ఆలయ అభివృద్ధి పై పర్యవేక్షిస్తున్నారు.. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు..రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంచి పరిపాలన అందిస్తూ పారదర్శక పాలన అందిస్తూ రాబోయే రోజుల్లో ప్రజా పాలన ప్రభుత్వం రావాలని వేడుకుంటున్నారు

# గడ్డంపల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణం మహోత్సవం గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో శివరాత్రి సందర్భంగా గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణం మహోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్, ఆధ్వర్యంలో గ్రామంలో ఊరేగింపు గా పట్టు వస్త్రాలు. వడి బియ్యం. తో ర్యాలీగా వెళ్లి రామలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర యువకులు శివపార్వతుల వేశాదారులతో, ఆకట్టుకున్నారు. అనంతరం దేవాలయంలో బ్రాహ్మణుల చేత శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.






# ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద గీత కార్మికుల నిరాహార దీక్ష

**ప్రజా వీక్షణం చండూరు మండలం ఫిబ్రవరి 15**

ఫిబ్రవరి 17వ తేదీన ఇందిరా పార్కు వద్ద నిర్వహించే గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కల్లుగీతా కార్మిక సంఘం చండూరు అధ్యక్షులు తాంధారి యాదయ్య గౌడ్, మొగుదాల వెంకటేష్ కార్యదర్శి నల్గొండ జిల్లా చండూరులో ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం చండూరు అధ్యక్షులు తాంధారి యాదయ్య గౌడ్, పిలుపునిచ్చారు.ఈరోజు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని,ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.ఇది పెంచకపోగా ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు. ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రికి, అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాము. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు చేశాము.2025 నవంబర్ 28వ తేదీన వేలాది మంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం. అయినా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుందని ఈ కార్యక్రమంలో గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





ప్రజావీక్షణం
దినపత్రిక

# రైతులను పట్టించుకోని ప్రజా పాలన రైతు భరోసాను విడుదల చేయాలి

యూరియా యాప్ ను ఎత్తివేయాలి

రైతులకు బోనస్ పూర్తిగా చెల్లించాలి

- రైతు భీమా పథకం కొనసాగించాలి

- రైతుకూలీలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

- బి ఆర్ ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి

(ప్రజా వీక్షణం) ఫిబ్రవరి 15, పినపాక ప్రతినిధి.


రాష్ట్ర ప్రభుత్వం రైతులకు,రైతు కూలీ లకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని అశ్వాపురం బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అశ్వాపురం మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ అధికార ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలప్పుడు రైతులకు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పథకాలన్నీ అమలుచేస్తాం అని అనేక రకాల హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇంత వరకు ఏ ఒక్క హామీ ని కూడా పూర్తిగా నెరవేర్చకుండా మీనమేషాలు లెక్కపెడుతుందని విమర్శించారు.అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయల ఋణ మాఫీ చేస్తామని చెప్పి అరకొరగా ఇచ్చారన్నారు.రైతు బంధును రైతు భరోసా మార్చి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ప్రతీ సీజన్ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు బంధును పెంచి ఇస్తాం అనే మాట తప్పి ఇచ్చే రైతుబంధు కూడా కొన్ని సీజన్ లు ఎగ్గొట్టి రైతులను అరిగోస పెడుతుందన్నారు.అన్ని వడ్లకు బోనస్ ఇస్తామని మాట తప్పి సన్న వడ్లకు మాత్రమే అని చెప్పి అవి కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు.గత రబీ సీజన్ కు బోనస్ సక్రమంగా అయ్యాకపోగా,ఈ ఖరీఫ్ లో పంట కొనుగోలు చేసి రెండు నెలలు పూర్తి కావస్తున్నా ఇంకా రైతులకు బోనస్ చెల్లించలేదని దుయ్యబట్టారు.రైతులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆ రైతు కుటుంబం ఆర్థిక నష్టాలకు గురి కాకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఆ కుటుంబానికి ప్రభుత్వమే భీమా చెల్లించి దశదిన కర్మల లోపే ఆ కుటుంబానికి అయిదు లక్షల రూపాయలు అందే విధంగా రైతు భీమా తో ఆదుకుందన్నారు.కానీ ఈ ప్రభుత్వం రైతు భీమా ను పూర్తిగా ఎత్తివేసిందని రైతుల కుటుంబాలకు ఉపయోగపడే రైతు భీమా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.అలాగే వ్యవసాయ కూలీలకు ఒక సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఆ పథకం అతీగతీ లేదని,మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఈ రోజు రైతులను అరిగోసలు పెడుతున్నారని విమర్శించారు.ఆటో కి పైసలిచ్చి పంపిస్తే ఎన్ని యూరియా బస్తాలు కావాలంటే అన్ని బస్తాలు గడప వద్దకు వచ్చేవని,ఈ ప్రభుత్వ పనితీరుతో నేడు రైతులు యూరియా బస్తాల కోసం క్యూ లైన్లు కట్టాల్సి వస్తుందని,యాపుల పేరుతో సాకులు చూపించి రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతుందన్నారు.యూరియా పంపిణీ పై యాపుల విధానాన్ని ఎత్తివేయాలని,రైతులకు సౌకర్యంగా యూరియా అందించాలన్నారు.రైతుల పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని,రైతులకు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అందించిన ఏ ఒక్క పథకం కానీ ,సౌకర్యాలు కానీ కల్పించటం లేదని,ఇది ప్రజలకు పనికొచ్చే పాలన కాదని,రైతు వ్యతిరేక పాలన అని,ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని రైతులను ఆదుకోవాలని,రైతులకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని,లేని పక్షంలో కలిసొచ్చే పార్టీలతో,ప్రజా సంఘాలతో,రైతు సంఘాలతో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బలమైన రైతు ఉద్యమాన్ని ఏర్పాటుచేసి ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# శివ నామస్మరణతో మారుమొగిన ఆలయాలు

జగిత్యాల టౌన్, రూరల్ ఫిబ్రవరి 15:( ప్రజా వీక్షణం.

జగిత్యాల జిల్లాలోని ఆలయాలు మహాశివరాత్రి సందర్భంగా శివ నామ స్మరణతో మారుమొగాయి.జగిత్యాల జిల్లాలోని పెంబట్ల దుబ్బారాజేశ్వర స్వామి ఆలయం, జగిత్యాల పట్టణంలోని శివాలయం, గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం, బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివుని ఆలయం, చిన్నాపూర్ లోన్ సాంబాశివా దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి. బుగ్గారం మండలం మాజీ జడ్పీటీసీ బాధినేని రాజేందర్, ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుబ్బారాజేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.పెగడపల్లి మాజీ జెడపిటిసి తాటిపర్తి శోభారాణి, రోహిత, అక్షరెడ్డి, అన్షుల్ రెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కొండ్రా రాం చంద్రరెడ్డి, బేతి శంకర్ రెడ్డి, జిల్లా నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ రఘు చందర్, జగిత్యాల రూరల్ సిఐ దామేరా సుధాకర్, సారంగాపూర్, కొడిమ్యాల ఎస్సైలు గీత, సందీప్ లు దర్శించుకున్నారు.జగిత్యాల నుండి ప్రతి 10 నిముషాలకు పెంబట్లకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిందని డిపో మేనేజర్ తెలిపారు.చిన్నాపూర్ దేవాలయంలో సర్పంచ్ గట్టు శారద గంగయ్య, బుర్ర రమేష్ లు ప్రత్యేక పూజలు చేశారు.



# గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు సేవలాల్ మహారాజ్

కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

ఆధ్యాత్మిక గిరిజన ఆరాధ్య దేవుడు సంత్ సేవాలాల్ మహారాజ్

కల్వకుర్తి ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం

కడ్తాల్ మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక వేత్త అన్ని గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలన్నారు.బిఆర్ఎస్ హయాంలో గిరిజన సేవాలాల్ మహారాజ్ భవనం రాష్ట్ర రాజధానిలో నిర్మించడం జరిగింది సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా జరుపుకోవడానికి అవకాశం కల్పించింది అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీలు చేయడంతో పాటు గిరిజనుకు 10/ శాతం రిజర్వేషన్ తో పాటు అభ్యున్నతికి ఎంతో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు.అదేవిధంగా గిరిజనుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని తెలిపారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త అని ఆయన సూచించిన మార్గంలో అందరూ ముందుకు సాగాలని సూచించారు. గిరిజనులలో అభ్యున్నతికి సేవాలాల్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకులు గిరిజన సంఘాలు నాయకులు యువకులు ప్రజా ప్రతినిధులు నాయకులు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు కడ్తాల్ మండలం పెద్ద వేములోని భావి తండాలో సర్పంచ్ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ల్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని అదేవిధంగా కడ్తాల్ మండల కేంద్రంలో భోగ్ బండార్ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ లో పాల్గొన్నారు



# కామారం తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్

ప్రజా వీక్షణం/చిన్న శంకరంపేట ఫిబ్రవరి 15

చిన్న శంకరంపేట మండల పరిధిలోని కామారం తండాలో (ఆదివారం)సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కామారం సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించచారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, రమణ,శంభునిరాజు కుమార్ గౌడ్, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధించిన సత్యం, అహింస, సేవాభావం ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను మరింత ఉత్సాహంగా జరిపారు.





# ఆలేరు గ్రామంలో హైమండ్స్ లేట్స్ ప్రారంభం

గ్రామ సర్పంచ్ తగిలి ఆనందు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం

తెలకపల్లి మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో గ్రామ సర్పంచ్ తగిలి ఆనందు ఆధ్వర్యంలో హైమండ్స్ లేట్స్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిలో విద్యుత్ కాంతులతో తలపిస్తున్నాయని. ఎక్కడ కూడా విద్యుత్తు సమస్య లేకుండా పరిష్కరించడం జరిగిందని. గ్రామంలో ముఖ్య కూడలిలో నాలుగు హైమండ్స లేట్స్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేష్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు బక్కయ్య కృష్ణయ్య రామస్వామి జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్యకు కన్నీటి వీడ్కోలు

పాడె మోసిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య

చిన్నంబావి
మండలం ప్రజా వీక్షణం

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్య (70) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచాడు. నేడు వారి అంతిమయాత్ర శనివారం అత్యంత విషాద వాతావరణంలో సాగింది. ఈ అంతిమయాత్రలో బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య పాల్గొని మాజీ జెడ్పిటిసి పరమల బాలకృష్ణయ్య అంతిమ యాత్రలో పాడె మోసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 20012005 కాలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున జెడ్పీటీసీగా గెలుపొందిన బాల కిష్టయ్య, ప్రజల సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల ప్రజలను తీవ్రంగా కలచివేసింది. ఈ సందర్భంగా కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, “బాల కిష్టయ్య ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడు. పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి, ఆయన లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు” అని అన్నారు. అంతిమయాత్రలో చిన్నంబావి మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ జడ్పిటిసి బాల కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు అందరూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# సూపర్-8 లోకి ప్రవేశించిన వెస్టిండీస్

హైదరాబాద్:

టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ జట్టు అద్భుత ప్రదర్శనతో సూపర్ 8 దశకు అర్హత సాధించింది. ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో నేపాల్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బౌలింగ్‌లో, ఆ తర్వాత బ్యాటింగ్‌లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన కరీబియన్ జట్టు, ఈ టోర్నీలో నేపాల్ ప్రస్థానానికి ముగింపు పలికింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న వెస్టిండీస్‌కు కెప్టెన్ నిర్ణయం సరైనదని బౌలర్లు నిరూపించారు. జాసన్ హోల్డర్ (4/27) అద్భుత బౌలింగ్‌తో నేపాల్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, దీపేంద్ర సింగ్ ఐరీ (47 బంతుల్లో 58) ఒంటరి పోరాటం చేసి హాఫ్ సెంచరీ సాధించాడు. చివర్లో సోంపాల్ కమీ (15 బంతుల్లో 26) వేగంగా ఆడటంతో నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేయగలిగింది. అనంతరం 134 పరుగుల సులభ లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్ బ్రాండన్ కింగ్ (22) మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. అతను ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన షిమ్రాన్ హెట్‌మెయర్ (32 బంతుల్లో 46 నాటౌట్), మరో ఓపెనర్, కెప్టెన్ షాయ్ హోప్ (44 బంతుల్లో 61 నాటౌట్)తో కలిసి విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించడంతో విండీస్ కేవలం 15.2 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.



# వనపర్తి మున్సిపల్ చైర్మన్ పదవి ఆర్యవైశ్యులకు కట్టబెట్టాలి

ఇవ్వకపోతే జిల్లావ్యాప్తంగా ఆర్యవైశ్యుల ఆందోళనలు

జిల్లా అధ్యక్షులు ఇట్కూరు బుచ్చయ్య శెట్టి

ప్రజా వీక్షణం వనపర్తి జిల్లా ప్రతినిధి

వనపర్తి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున 33 వ వార్డు నుండి తొలిసారిగా ఆర్యవైశ్య మహిళా అభ్యర్థిగా గెలుపొందారని జిల్లా ఆర్యవైశ్య సంఘము జిల్లా అధ్యక్షులు ఇటు కూరి బుచ్చయ్య శెట్టి సెల్ 63 00 546 008 వనపర్తి మారం బాలీశ్వ రయ్య కాంగ్రెస్ పార్టీ నేత నరహరి నరేష్ తెలిపారు వనపర్తి టౌన్ లో ఆర్యవైశ్య ల ఓట్లు దాదాపు పదివేల పైచిలుకు ఉన్నాయని బుచ్చయ్య శెట్టి జిల్లా ఆర్యవైశ్య వ్యాపారసంఘాల వారు తెలిపారు . సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్ ఎల్ ఎన్ రమేష్ పార్టీకి సేవలందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు ఎస్ ఎల్ ఎన్ మాధవికి వనపర్తి మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కకుంటే వనపర్తి జిల్లా ఆర్యవైశ్యులు వ్యాపార సంస్థలు ఇతర వ్యాపారులు చిన్నచితక వ్యాపారులు ఆర్యవైశ్యులు మూకుమ్మడిగా ఆందోళన కార్యక్రమాలు బందులు నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపడు తామని వారు పేర్కొన్నారు జిల్లాలో ఆర్యవైశ్యులు అధికంగా ఉన్నారని రాజకీయంగా అన్ని రంగాల్లో తెలిసినవారు ఉన్నారని ఆయన పేర్కొన్నారు



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

16 సోమవారం ఫిబ్రవరి 2026 | 9 | www.prajaveekshanam.in

# మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్యకు కన్నీటి వీడ్కోలు

## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

## మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్

**చిన్నంబావి మండలం ప్రజా వీక్షణం**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్య (70) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచాడు. నేడు వారి అంతిమయాత్ర శనివారం అత్యంత విషాద వాతావరణంలో సాగింది. ఈ అంతిమయాత్రలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ పాల్గొని మాజీ జెడ్పిటిసి పరమల బాలకృష్ణయ్య అంతిమ యాత్రలో పాడె మోసి ఘన నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 20012005 కాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్పీటీసీగా గెలుపొందిన బాల కిష్టయ్య, ప్రజల సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల ప్రజలను తీవ్రంగా కలచివేసింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, “బాల కిష్టయ్య ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడు. పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి, ఆయన లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు” అని అన్నారు. అంతిమయాత్రలో చిన్నంబావి మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ జడ్పిటిసి బాల కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు అందరూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా చెంచు జాతర

## వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం,

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలోని అప్పాపూర్ నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుల ఆరాధ్యదైవమైన భౌరపూర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం మహాశివరాత్రి పర్వదినాన కనుల పండువగా జరిగింది. ఈ కల్యాణోత్సవానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని లింగాల మండలంలోని నల్లమల్ల కీకారణ్యంలో నెలకొని ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పురాతన ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించుకోవడం చెంచుల సనాతన సంప్రదాయం ప్రకారం నిర్వహించారు రాష్ట్రంలోని నలుమూలల నుంచి చెంచులు భారీగా తరలి వచ్చారు. వారి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం చెంచు పూజారులు వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పెళ్లి మండపం లోకి విగ్రహాలను తీసుకొచ్చారు. ఎమ్మెల్యే దంపతులు పెండ్లి కొడుకు తరపున చెంచు పెద్దలు పాల్గొని ఎదుర్కోళ్లు నిర్వహించారు. చెంచులు సంప్రదాయబద్ధంగా తప్పెట్లు తదితర మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణ కట్టపై కల్యాణం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాతరలో సిబ్బందికి సలహాలు సూచనలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యా య్యారని, అందుకని అనుకున్నాంగానే ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ..., చెంచుల సంప్రదాయ పద్ధతిలో జాతర నిర్వహించడం అభినందనీయమని, సమ్మక్క సారక్క జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జాతరను విజయవంతం చేసిందని, అదే తరహాలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల టిటిపి ప్రాంతంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి జాతరను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని ఎంపీ సందర్భంగా కొనియాడారు. చెంచుల జీవన ఆర్థిక స్థితిగతులు పంపించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉంటూ ఆ పరమేశ్వరుని అనుగ్రహం ఉండాలని, ఇక్కడ జరిగే కల్యాణ మహోత్సవంలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చెంచులు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వమని, చెంచు ప్రజల జీవన నైపుణ్యాలను ప్రతిబింబించేలా జాతర నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరత లేకుండా నిధులను మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిధుల మంజూరుతో చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ముద్దుబిడ్డ మన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో నల్లమల్ల అభివృద్ధికి నిధుల మంజూరు తో పాటు ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ఈ ప్రభుత్వాన్ని చల్లగా చూడాలని, రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్లను మొక్కుకున్నట్లు, ఎమ్మెల్యే తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకోగా చెంచు పూజారులు స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అప్పాపూర్ పెంట సర్పంచ్ నిమ్మల శివమ్మ. అడిషనల్ కలెక్టర్ అమరేందర్ . డిటిడిఓ ఫిరంగి. లింగాల తాసిల్దార్ బి వెంకటేష్. జిల్లా వైద్య అధికారి రవి నాయక్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్









బాషా. లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్. శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఓ రాజేశ్వరి. అదనపు జిల్లా వైద్య అధికారుల సురేష్ బాబు . లింగాల వైద్య అధికారి ప్రశాంత్. పంచాయతీ కార్యదర్శులు .ఫైర్ అధికారులు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ట్రైబల్ డెవలప్మెంట్ అధికారులు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో ఫేర్‌వెల్ డే & వార్షికోత్సవ వేడుకలు

## తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కల్వకుర్తి లో ఫేర్‌వెల్ డే మరియు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు.డాక్టర్ చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ ఘన స్వాగతం పలికిన సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అని వివరించారు.తాను చదివిన గురుకుల పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగంతో ప్రసంగించారు. ఒక సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నప్పటి నుంచి కష్టాలు ఎదుర్కొంటూ కూలి పనులు చేస్తూ చదువుకున్నానని తెలిపారు. పై చదువుల కోసం హైదరాబాదులోని నిజాం కాలేజీ లో చదివానని, అనంతరం ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ ఇంకా ఉన్నత లక్ష్యాలతో రాజీనామా చేసి ప్రొఫెసర్ కావాలనే ఆశయంతో ఉస్మానియా యూనివర్సిటీ లో చేరినట్లు చెప్పారు. ఆ సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని వివరించారు.మన ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రోత్సాహంతోనే తాను ఈరోజు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యుడిగా మీ ముందున్నానని తెలిపారు.విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని సూచించారు. తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను పెంచేలా ప్రవర్తించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నారని పేర్కొన్నారు.దాదాపు మూడు వేల పాఠశాలలను సందర్శించిన అనుభవంతో ఈ పాఠశాలలో మంచి బోధన సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో గొప్ప మేధావులను తీర్చిదిద్దుతారని నమ్మకం వ్యక్తం చేశారు.క్రీడల విభాగంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రుద్ర మాధవి అవార్డు (202425) సంవత్సరానికి ఖో ఖోలో బెస్ట్ డిఫెండర్‌గా లహరి అవార్డు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ పాఠశాల నుంచి 34 మంది విద్యార్థులు జాతీయ స్థాయికి, 35 మంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. 5వ తరగతి విద్యార్థులు నారదుని వేషధారణలో మెప్పించిన మధు శ్రీ మరియు సాయి దివ్యలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాగమణి , ఫిజికల్ డైరెక్టర్ సింధూజ డిఇఓ రమేష్ , ఎం జె పి బీసీ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయకుమార్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ విష్ణు మరియు ఇతరులు పాల్గొన్నారు.




# భౌరాపురం జాతరకు విచ్చేసిన అధికారులు ప్రజాప్రతినిదులు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ పెంట గ్రామ పంచాయతీ పరిధిలో భౌరాపురం శ్రీశ్రీశ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారి వివాహ మహోత్సవానికి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాగనంము లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమరేందర్. డిటిడిఓ ఫిరంగి. మరియు లింగాల మండల అధికారులు తాసిల్దార్ బి వెంకటేష్. ఎంపీడీవో చంద్రశేఖర్. వ్యవసాయ అధికారి అనిల్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ జి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. సిద్దాపూర్ పిహెచ్సి వైద్య అధికారి శివశంకర్. సిడిపిఓ దమయంతి .సూపర్వైజర్ గిరిజ . మాజీ సింగిల్ విండో చైర్మన్ హనుమంత్ రెడ్డి. రాయవరం సర్పంచు పబ్బతి శ్రీను యాదవ్. అప్పయిపల్లి సర్పంచ్ విజయ-కృష్ణ , శ్రీరంగాపూర్ సర్పంచ్ శ్రీశైలం. ఏపీఎం విజయ సైదులు బాలస్వామి. తదితరులు పాల్గొన్నారు.




# మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్యకు కన్నీటి వీడ్కోలు


## మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి

## మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి

## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్

**చిన్నంబావి మండలం ప్రజా వీక్షణం**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్య (70) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచాడు. నేడు వారి అంతిమయాత్ర శనివారం అత్యంత విషాద వాతావరణంలో సాగింది. ఈ అంతిమయాత్రలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ పాల్గొని మాజీ జెడ్పిటిసి పరమల బాలకృష్ణయ్య అంతిమ యాత్రలో పాడె మోసి ఘన నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 20012005 కాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్పీటీసీగా గెలుపొందిన బాల కిష్టయ్య, ప్రజల సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల ప్రజలను తీవ్రంగా కలచివేసింది.



# వెన్నం రాఘవేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కొత్తపేట సర్పంచ్ - భూక్యా ప్రవీణ్ నాయక్

**బయ్యారం,ప్రజా వీక్షణం,ఫిబ్రవరి 15.**

తెలంగాణలో గుర్తింపు పొందిన వెన్నం రాఘవేందర్ రెడ్డి మృతి పట్ల కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ప్రగాఢ సానుభూతిని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.రెడ్యాల గ్రామంలో వెన్నం నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి రాఘవేందర్ రెడ్డి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆదివారం తెలిపారు.ఈ విషాద సమయంలో వెన్నం కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సర్పంచ్ ప్రవీణ్ వెంట అవిరినేని వెంకటేశ్వరరావు,శీలంశెట్టి చంద్రయ్య,నారగోని రాంబాబు తదితరులు ఉన్నారు.



# వెన్నం రాఘవేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం కాంగ్రెస్ నాయకులు

**బయ్యారం,ప్రజా వీక్షణంఫిబ్రవరి 15.**

కాంగ్రెస్ నాయకులు వెన్నం రాఘవేందర్ రెడ్డి మృతి పట్ల బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి కిషన్ నాయక్, పెద్దినేని వెంకటేశ్వరరావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి, నందగిరి భద్రయ్య,తుపాకుల సతీష్ ప్రగాఢ సానుభూతిని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.రెడ్యాల గ్రామంలో వెన్నం నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి రాఘవేందర్ రెడ్డి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.ఈ విషాద సమయంలో వెన్నం కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్యకు కన్నీటి వీడ్కోలు

### పాడె మోసిన ఆర్.ఎస్.పి ఫౌండేషన్ చైర్మన్ కారంగి బ్రహ్మం

### చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్

### స్వేరో మండల అధ్యక్షులు కేతపాగ మధు

**చిన్నంబావి మండలం ప్రజా వీక్షణం**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్య (70) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచాడు. నేడు వారి అంతిమయాత్ర శనివారం అత్యంత విషాద వాతావరణంలో సాగింది. ఈ అంతిమయాత్రలో ఆర్ఎస్పి ఫౌండేషన్ చైర్మన్ కారంగి బ్రహ్మం, మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, శ్రీరామ్ మండల అధ్యక్షులు కేతపాగ మధు పాల్గొని మాజీ జెడ్పిటిసి పరమల బాలకృష్ణయ్య అంతిమ యాత్రలో పాడె మోసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 20012005 కాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్పీటీసీగా గెలుపొందిన బాల కిష్టయ్య, ప్రజల సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల ప్రజలను తీవ్రంగా కలచివేసింది.ఈ సందర్భంగా ఆర్ఎస్పి ఫౌండేషన్ చైర్మన్ కారంగి బ్రహ్మయ్య, చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, స్వేరో మండల అధ్యక్షులు కేతపాగ మధు, " ఉమ్మడి మండలం మాజీ జడ్పిటిసి బాల కిష్టయ్య ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడు. పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి, ఆయన లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు" అని అన్నారు. అంతిమయాత్రలో చిన్నంబావి మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ జడ్పిటిసి బాల కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు అందరూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.






# బయ్యారంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**బయ్యారం,ప్రజా వీక్షణం,ఫిబ్రవరి 15.**

బయ్యారం మండల కేంద్రంలో ఆదివారం లంబాడి గిరిజనుల ఆరాధ దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉద్యోగ సంఘ నాయకులు కుల సంఘ నాయకులు సాధువులు మహిళలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్యా రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించి భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతి,బాల్య తండ సర్పంచ్ అజ్మీర దేవోజి,గుగులోతు కిషన్ నాయక్,దారావత్ నాగు నాయక్,ఆంగోత్ శ్రీకాంత్ నాయక్,బాబు నాయక్,రుప్లా నాయక్,సూమ్లా,వస్య,సాదు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరంగాపురం గ్రామ సర్పంచును సన్మానించిన సీనియర్ జర్నలిస్టు కొంతం ప్రశాంత్

**వనపర్తి ప్రజా వీక్షణంప్రజా వీక్షణం**

ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన (వనపర్తి జిల్లా) శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి యాదవును శనివారం వారి స్వగృహంలో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు మీ పైన నమ్మకం పెట్టి గెలిపించిన ప్రజలకు నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించారు అత్యంత పేదరికంలో పుట్టిన మద్దిలేటి యాదవ్ తన సొంత పనిలాగే ఇతరుల పనిని అధికారం లేకున్నా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తున్నందుకే ఈ గెలుపు సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో భారీ మెజార్టీతో గెలిపించినటువంటి శ్రీరంగాపూర్ ప్రజలకు ఎంతో రుణపడి ఉండాల్సిన బాధ్యత మద్దిలేటి యాదవ్ పై ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలు చాలా చైతన్యవంతులు బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర శ్రీరంగాపూర్ గ్రామంనకు ఉందని. మీ గ్రామ పేరు.రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉంది అనేది అందరికీ తెలుసు. (జగమెరిగిన సత్యం)..గ్రామ ప్రజలకు.ఇటువంటి వ్యక్తి దొరకడం ఎంతో అదృష్టం అని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో రామచంద్ర యాదవ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు ప్రసాదం పంపిణీ! - ఉస్తేం లక్ష్మీనారాయణ

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-15 ప్రజా వీక్షణం**

లింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రసాదం పంపిణీ చేసిన పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తేం లక్ష్మీనారాయణ ఉమ దంపతులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి దేవాలయానికి వచ్చే భక్తులకు మా వంతుగా భక్తులకు ప్రసాదాన్ని పంపించడం జరుగుతుందన్నారు. అలాగే స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తేం లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు, దేవాలయ కమిటీ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్, కమిటీ డైరెక్టర్ లు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# వనపర్తి జిల్లా దిశ కమిటీ మెంబర్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**ప్రజా వీక్షణం వనపర్తి జిల్లా ప్రతినిధి**

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలల్ మహారాజ్ జయంతి వేడుకలు మండల కేంద్రములో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈరోజు ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో సేవలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని శివలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. మండల కేంద్రంలోని ఉన్న అన్ని బంజారా తండాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మండల కేంద్రంలోని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఆట పాటలతో బంజారా సాంప్రదాయ నృత్యాలతో ఈ ర్యాలీలో బంజారా ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల తండాల ప్రజలు యువకులు పెద్దలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.ఈ జయంతి ఉత్సవాలకు సహకరించిన వనపర్తి శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి కి మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖిల్లా ఘనపూర్ మండల ముద్దు బిడ్డ టీ. సాయి చరణ్ రెడ్డి బంజారా నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండ సర్పంచ్,బయ్యారం సర్పంచ్

**బయ్యారం,ప్రజా వీక్షణం,ఫిబ్రవరి 15.**

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీ పరిధిలో పెద్దగట్టు లింగామంతుల గుడిలో మహాశివరాత్రి వేడుకల్లో జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యాదవ సంఘ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.అనంతరం బయ్యారం బస్టాండ్ సెంటర్ లో సన్ రైజ్ టీ స్టాల్ ను బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ చేతుల మీదగా ఓపెన్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దినేని శాంత,వెంకటేశ్వరరావు, నాయిని శ్రీనివాస్ రెడ్డి,మండ రేణుక, నందిపాటి బవాణి,ఆకునూరి సూర్యనారాయణ,నద్దునూరి లింగయ్య,భూషయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాభిమానం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు మేరుగు నరేష్ గౌడ్

### క్రికెట్ మ్యాచ్ కోసం పెద్ద తెర ఏర్పాటు

**వెల్గటూర్,ఫిబ్రవరి15 (ప్రజా వీక్షణం)**

సగటు భారత క్రికెట్ అభిమాని కోరుకునే అత్యంత ఉద్వేగభరిత, ఉత్సాహభరిత,నరాలు తెగే మజాను అందించే క్రికెట్ మ్యాచ్ ఏదైనా ఉందీ అంటే అది ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ అనడంలో అతిశయోక్తి లేదు.చిరకాల ప్రత్యర్థితో క్రికెట్ మ్యాచ్ అందులోని ప్రపంచ కప్ లో తలపడుతున్నాయి అంటే ప్రతీ భారత క్రికెట్ అభిమాని రోమాలు నిక్కపొడిచి భారత్ విజయం కోసం ఆకాంక్షిస్తూ మనసు ఉప్పొంగుతుంది.మహా శివరాత్రి రోజున అందులోనూ సాయంకాలం ఏడు గంటలకు మ్యాచ్ ఉండడంతో.. శివరాత్రి జాగారం ఉండే భక్తులు,క్రీడాభిమానులు, యువత కోసం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరుగు నరేష్ గౌడ్ వినూత్న ఆలోచన చేశాడు.స్థానిక వెల్గటూర్ మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్(వడ్ల సెంటర్)లో తన స్వంత ఖర్చులతో పెద్ద ఎల్ఈడీ తెర ఏర్పాటు చేసి జాగారం ఉండే భక్తులు,యువత, క్రీడాభిమానులు ఇండియా పాకిస్తాన్ ట్వంటీ ట్వంటీ క్రికెట్ ఆస్వాదించేలా ఎల్ఈడీ తెర,సౌండ్ సిస్టమ్,చైర్ లు ఏర్పాటు చేసి తన క్రీడాభిమానాన్ని చాటుకున్నారు.క్రికెట్ అభిమానుల కోసం శివరాత్రి రోజున మెరుగు నరేష్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.




ప్రజావీక్షణం దినపత్రిక

SPORTS/ BUSINESS

16 సోమవారం ఫిబ్రవరి 2026

www.prajaveekshanam.in

# వేలాల,కత్తెరశాల శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు





### సామాన్య భక్తుడిలా కాలినడకన 'వేలాల' మల్లన్న చెంతకు మంత్రి

### మొక్కులు చెల్లించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి సరోజ దంపతులు

**మంచిర్యాల జిల్లా,ఫిబ్రవరి 15,ప్రజా వీక్షణం**

మంచిర్యాల జిల్లా,జైపూర్ మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం వేలాల గట్టు మల్లన్న,చెన్నూరు మండలం కత్తెర శాల మల్లన్న జాతరకు పోటెత్తిన భక్తులు.మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ,మహారాష్ట్రల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు.గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి,కొండపై వెలసిన మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్న కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,సరోజ దంపతులు.తన కాన్వాయ్ తో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సామాన్య భక్తుడిలా గుట్ట క్రింది నుంచి మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి దర్శించుకొని పూర్ణ కుంభ స్వాగతం పలికి ఒగ్గు డోలు చప్పులతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.తీర్థ ప్రసాదాలు



అందజేసి శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.భక్తుల రద్దీతో జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయింది.చెన్నూరు మండలంలోని కత్తెరశాల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దంపతులకు శాలువా కప్పి సత్కారం చేసిన ఆలయ కమిటీ సభ్యులు.అనంతరం చెన్నూరు పట్టణంలో సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి.సేవలాల్ జయంతి ర్యాలీలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి.

**ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు.మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి.పాడి పంటలు సమృద్ధిగా పండాలి.కొన్ని ఏళ్ళుగా వేలాల ఆలయానీ రోడ్డు సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.అటవీ శాఖ అనుమతులు లేకపోవడం తో రోడ్డు సౌకర్యం ఇబ్బందిగా మారింది.ఫారెస్ట్ పర్మిషన్స్ తీసుకురావడానికి కృషి చేస్తున్న.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్,త్రాగు నీరు,వసతులు కల్పించాం.ప్రతి నెల గిరి ప్రదక్షిణ ప్రారంభించడం జరిగింది.రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా.కత్తెరశాల మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి భక్త రామదాసు ప్రెస్ క్లబ్ సభ్యులచే ఘనంగా సన్మానం

**ఖమ్మం జిల్లా,ఫిబ్రవరి 15,ప్రజా వీక్షణం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తిని నేలకొండపల్లికి చెందిన భక్తరామదాసు ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం నాడు నూతనంగా ప్రారంభించిన ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్వాగతించి పుష్పగుచ్ఛం చేతికిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ దివ్యమూర్తి తనకున్నటువంటి ప్రతిభతో అనేకమంది విద్యార్థులను, ప్రజలను చైతన్య పరుస్తున్నాడని దాన్ని గుర్తించి ఈ సన్మానం చేస్తున్నట్లు చెప్పారు.ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు.ఇప్పటివరకు తనకు 119 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లుట్ల సైదులు, ఉపాధ్యక్షులు పంబ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దుద్దెల సంజయ్ ,కోశాధికారి తూటిపల్లి వీరభద్రం,సభ్యులు అవుట మధు,విజయ్ దళపతి,పంబ రవి, నంద్యాల శివాజీ,యడవల్లి సైదులు, కే సద్గుణ్, ప్రసాద్, కుక్కల తిరుపతిరావు, ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసిలకు తీవ్ర అన్యాయం

### ఓసిలను కించపర్చుతూ చేసిన వ్యాఖ్యలను బీసీ సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఉపసంహరించుకుని బేషరతు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

### ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

**జమ్మికుంట, ఫిబ్రవరి 15, ప్రజా వీక్షణం :**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసి లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆరోపించారు.ఓసి లకు కోలుకోని దెబ్బ తలిగి రగిలి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలో ఆయన మాట్లాడుతూ,జనరల్ అంటే రెడ్డి, రావుల రిజర్వేషన్ కాదని బీసీ సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఓసిలను అవహేళన చేసే విధంగా కించపర్చుతూ శనివారం భువనగిరిలో చేసిన వ్యాఖ్యలను ఆయన అహంకార ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. ఓసి లకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయాలతో కుట్రలకు తెర లేపడంతో ఓసి లకు తీవ్ర అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. మున్సిపల్ వార్డు, డివిజన్ ల రిజర్వేషన్లలో ఓసిలు 70 నుంచి 80 శాతం ఉన్న చోట బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వు చేశారని. ఇక్కడ ఓసిలకు అవకాశం లేకుండా పోయిందని, ఓసియేతరులు 70 నుంచి 80 శాతం ఉన్న చోట జనరల్ స్థానాలుగా రిజర్వు చేశారని దీంతో ఇక్కడ ఓసిలకు విజయావకాశాలు లేకుండా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసిలకు అవకాశాలు లేకుండా చేసి ఏదో ఘనవిజయం సాధించామని బీసీ సంక్షేమ సంఘాల నాయకుల విర్రవీగుతూ ఓసిలను అవహేళన చేస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే తన వ్యాఖ్యలను ఉప సంహరించుకొని బేషరతు క్షమాపణలు చెప్పాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు.



# రాష్ట్రస్థాయి సీఎం కప్ 2025 బేస్ బాల్ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు

### గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15,ప్రజా వీక్షణం**

పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ లో సీఎం కప్ 2025 జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీలలో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు జె.సాత్విక, ఏ.లాస్య ప్రియ,జి.వెన్నెల ఉత్తమ ప్రతిభ చాటారు.ఈనెల 16 నుండి 20 వరకు హైదరాబాదు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పెద్దపెల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు పి.వెంకట ఉమాపతి,పెద్దపల్లి టాగ్ అఫ్ వార్ జిల్లాఅసోసియేషన్ ప్రెసిడెంట్ ఆలేటి సంపత్,పెద్దపెల్లి జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ వాసు,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులకు అభినందన తెలిపి,రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్ మరియు వాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.




# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేళలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆమనగల్, వెల్దండ పట్టణ కేంద్రాల్లో గిరిజన సంఘాలు ఘనంగా నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సేవాలాల్ మహారాజ్‌ను గిరిజనుల ఆరాధ్య దైవంగా, సమానత్వం, సేవాభావం, ధర్మ విలువలను సమాజానికి అందించిన మహనీయుడిగా పేర్కొన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణగా ఉందని, యువత ఆయన బోధనలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల గిరిజన సంఘాల నాయకులు, జయంతి నిర్వహణ సభ్యులతో పాటు గిరిజన సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కన్నుల విందుగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం....

### ఉత్సవమూర్తుల పల్లకి సేవ.......శివ స్వామి గురువు పిల్లోడి రాచన్న గురుస్వామి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం లింగార్చన బిల్వాష్టకం....

### .....ఆలయ పెద్దలు జి మోహన్రావు.. బి ఎన్ శంకర్రావు

**ప్రజా వీక్షణం ప్రతినిధి సదాశివపేట టౌన్ 15-2-26 ఆదివారం**



నారాయణ రావు పంతులు ఆధ్వర్యంలో..... సదాశివపేట పట్టణంలోని శ్రీ సంగమేశ్వర ఆలయంలోశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం నాడు ఉదయం నుండి రాత్రి పది గంటలకు స్థానిక భక్తులచే అభిషేకము పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం పెద్దలు జీ మోహన్ రావు. బి ఎన్ శంకర్రావు బి.ఎన్.నారాయణరావుల. ఆధ్వర్యంలో మాడుగుల సర్వోత్తమ శర్మ సారథ్యంలో ఆలయ ప్రాంగణంలో రాత్రి 10:00 నుండి 12 గంటల వరకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నులకు విందుగా పల్లకి సేవ పురవీధుల గుండా ఓం నమశ్శివాయ అంటూ తబల భజన పాటలతో నిర్వహించారు. ఇట్టి కళ్యాణ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున పూర్ణచందర్ దంపతులు. బుగ్గారం శ్రీనివాస్ దంపతులు. మరియు మాడిశెట్టి ప్రతాప్ తనయుడు మనోజ్ దంపతులు. కార్యక్రమంలో పాల్గొని పార్వతీ పరమేశ్వరులకు నూతన వస్త్రాలు పోస్తే మెట్టెలు తలంబ్రాలు పోసి కళ్యాణ కార్యక్రమాన్ని కన్నులవిందగా నిర్వహించారు చిన్నారులచే నృత్య కల ప్రదర్శన ఇవ్వడం జరిగింది అనంతరం శ్రీ సంగమేశ్వర భజన భక్త బృందం మరియు రాచన్న గురుస్వామి శివస్వాముల ఆధ్వర్యంలో పల్లకి సేవ నిర్వహించారు ఓం నమశ్శివాయ ఓం నమశివాయ అంటూ పురవీధుల మీదగా శివనామ స్మరణతో ఉత్సవమూర్తుల పల్లకి సేవ వైభోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్. ఆలయ కమిటీ భక్తబృందం మాజీ కౌన్సిలర్ ఆకుల శివకుమార్. ఓదెల సంగమేశ్వర్. మారేపల్లి చిన్నశివ కుమార్. రామ్ రెడ్డి. మునిగి మల్లేశం. సుధాకర్. పరమేష్. ప్రభు. నరసింహారెడ్డి. సంగమేశ్వర్ రెడ్డి.రా చన్న స్వామి. కృష్ణారావు. దత్తు మహారాజ్. రవీంద్రనాథ్. సుబ్రహ్మణ్యం. మణికంఠ. తదితర ఆలయ భక్త బృందం శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం:**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ గిరిజన ఉద్యోగుల సంఘం మరియు సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని వారు సందర్శించి ఈ వేడుకలను నిర్వహించినట్లు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కే. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ లోని క్లాక్ టవర్ నుండి అయ్యప్ప గుట్ట శ్రీ సద్గురు సేవాలాల్ దేవాలయం వరకు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గిరిజన యువతి, యువకులు, గిరిజన బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దైవం అయిన శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతిని ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజనుల ఐక్యత కోసం, గిరిజనులను ఏకతాటికి తీసుకొని రావడం కోసం శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ చాలా కృషి చేశారన్నారు. యావత్ భారత దేశంలో ఉన్న గిరిజన బిడ్డలందరూ ఐక్యంగా ఉండడం కోసం శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగారం, ప్రధాన కార్యదర్శి సుభాష్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.శంకర్, అసోసియేటర్ అధ్యక్షుడు గంగ్యనాయక్, సలహాదారుడు దశరత్ నాయక్, సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గోవర్ధన్ నాయక్, జిల్లా గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు రవి రాథోడ్, మరియు గిరిజన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా

### ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 15 ప్రజా వీక్షణం**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సేవాలాల్ చౌక్ దగ్గర నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొనీ భోగ్ బండార్ పూజ కార్యక్రమంలో పాల్గొనీ అనంతరం బంజారా భవన్ వద్ద ఉన్న భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు పట్టణ ప్రజలు ముఖ్య నాయకులు వివిధ సంఘాల నేతలు భక్తులు బంజారా సంఘం సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు





ప్రజావీక్షణం
దినపత్రిక




# బాలీవుడ్ నటి హిమాన్షీకి బెదిరింపులు

## బాలీవుడ్ ని షేక్ చేస్తున్న గ్యాంగ్ స్టర్లు

## తాజాగా నటి, గాయని హిమాన్షీకి బెదిరింపులు

## మొహాలీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

“బాలీవుడ్ ప్రముఖులకు గ్యాంగ్ స్టర్ల నుంచి వరుసగా బెదిరింపులు రావడం ఇండస్ట్రీలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సల్మాన్ ఖాన్ కు ఎప్పటి నుంచో బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా నటి, గాయకురాలు హిమాన్షీ ఖురానాకు బెదిరింపులు వచ్చాయి. రూ.10 కోట్లు ఇవ్వాలంటూ దుండగుడు ఆమెను డిమాండ్ చేశాడు. ఈమెయిల్ ద్వారా వచ్చిన వాయిస్ నోట్‌లో అడిగినది ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. జీషన్ అక్తర్ పేరుతో వచ్చిన ఈ మెయిల్‌పై హిమాన్షీ పంజాబ్ లోని మొహాలీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. పంజాబీ మూవీ ‘సద్దా హక్’తో నటిగా మంచి గుర్తింపు పొందిన హిమాన్షీ, ‘జోడీ బిగ్‌డే పార్టీ’, ‘నా.. నా.. నా’ వంటి ఆల్బమ్స్‌తో అలరించారు. హిందీ ‘బిగ్‌బాస్’ సీజన్ 13లో సందడి చేసిన ఆమెకు ఇప్పుడు ఈ బెదిరింపులు రావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటీవల బాలీవుడ్ డైరెక్టర్ రోహిత్ శెట్టి, హీరో రణ్‌వీర్ సింగ్‌లకు కూడా బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్ పేరుతో వచ్చిన వాట్సప్ వాయిస్ నోట్‌లో డిమాండ్లు అంగీకరించకపోతే సిబ్బందిని హత్య చేస్తానని బెదిరించారు. ఈ వరుస బెదిరింపులు ఇండస్ట్రీలో భయాందోళనలు కలిగిస్తున్నాయి.

# అల్లు వారింట పెళ్లి సందడి మొదలు...

## తొలికార్డ్ చిరంజీవికి అందించిన మెగా ఫ్యామిలీ

అల్లు కుటుంబంలో పెళ్లి వేడుకల హడావిడి మొదలైంది. యువ నటుడు అల్లు శిరీష్ తన ప్రేయసి నయనికతో త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నాడు. గత అక్టోబర్‌లో ఈ జంట నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం దుబాయ్‌లో ప్రీ--వెడ్డింగ్ వేడుకలు నిర్వహించుకోవడంతో వారి పెళ్లి వార్తలు మరింత హైలైట్ అయ్యాయి. ఇప్పుడు అధికారికంగా పెళ్లి పనులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఇటీవల పసుపు కార్యక్రమంతో శుభారంభం చేసినట్లు అల్లు శిరీష్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. కుటుంబ సభ్యుల సమక్షంలో సాంప్రదాయ పద్ధతుల్లో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తాజాగా పెళ్లి పత్రికల పంపిణీ కార్యక్రమం కూడా ప్రారంభమైంది.తెలుగు సంప్రదాయం ప్రకారం మొదటి పెళ్లి పత్రికను కుటుంబ పెద్దలకు అందించడం ఆనవాయితీ. అదే విధంగా అల్లు శిరీష్ తన తల్లిదండ్రులతో కలిసి మెగాస్టార్ చిరంజీవి, ఆయన భార్య సురేఖ కొణిదెల దంపతులకు తొలి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోను శిరీష్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ “మన తెలుగు సాంప్రదాయం ప్రకారం మొదటి పెళ్లి పత్రికను మా మామయ్య, అత్తయ్యలకు అందించాం” అని పేర్కొన్నారు. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వేడుకలో నిర్మాత అల్లు అరవింద్, ఆయన సతీమణి నిర్మలతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పెళ్లి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సినీ వర్గాల్లో కూడా ఈ వివాహం గురించి చర్చ కొనసాగుతోంది.సమాచారం ప్రకారం అల్లు శిరీష్--నయనికల వివాహం మార్చి 6న హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సినీ ప్రముఖుల సమక్షంలో ఈ వేడుక జరగనుందని తెలుస్తోంది. మొత్తానికి అల్లు ఇంట పెళ్లి సందడి మొదలై, అభిమానుల్లోనూ ఉత్సాహాన్ని నింపుతోంది.



# కుటుంబ విలువలతో ‘రాయుడి గారి తాలుకా’...

## ట్రైలర్ విడుదల, మార్చి 6న థియేటర్లలోకి

శ్రీనివాస్ ఉలిశెట్టి, సత్య ఈషా జంటగా తెరకెక్కుతున్న కుటుంబ కథా చిత్రం ‘రాయుడి గారి తాలుకా’ ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఉలిశెట్టి మూవీస్ బ్యానర్‌పై కొర్రపాటి నవీన్ శ్రీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిత్యశ్రీ, పునర్వికా వేద శ్రీ, నవీన్ శ్రీ, పీజే దేవి, కరణం పేరినాయుడు నిర్మిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, గ్రామీణ నేపథ్యం కలగలిపిన కథతో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో సుమన్, ఆర్.కే. నాయుడు, సలార్ పూజ, కరణం శ్రీహరి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా పనులు జరుపుకుంటోంది. మ్యూజిక్, ఎడిటింగ్, డబ్బింగ్ వంటి కార్యక్రమాలు పూర్తయ్యే దశకు చేరుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది.తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ‘బంగార్రాజు’ ఫేమ్ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. ట్రైలర్‌లో కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, గ్రామీణ జీవనశైలి ప్రధానంగా కనిపించడంతో ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తి పెరిగింది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో కళ్యాణ్ కృష్ణ మాట్లాడుతూ... “ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మంది ద్వారా విన్నాను. ఇటీవల కాలంలో ఇలాంటి స్వచ్ఛమైన కుటుంబ కథలు అరుదుగా వస్తున్నాయి. టీమ్ అందరికీ నా బెస్ట్ విషెస్” అని అభినందించారు.హీరో, నిర్మాత ఉలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ... “ఇది పూర్తి కుటుంబ చిత్రమే. కుటుంబ విలువలను తెలియజేసే మంచి సందేశాత్మక సినిమా అవుతుంది. ప్రతి వర్గ ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందించాం. మార్చి 6వ తేదీన సినిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం” అని తెలిపారు. గ్రామీణ నేపథ్యంతో కుటుంబ బంధాల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా రూపొందుతున్న ‘రాయుడి గారి తాలుకా’ ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి స్పందన పొందుతోంది. భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాలు, వినోదం కలబోసిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో కుటుంబ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.




# ఓవర్సీస్‌లో ‘రాకాస’ జోరు.. 350కి పైగా థియేటర్లలో భారీ విడుదలకు ప్లాన్


‘రాకాస’ ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులు దక్కించుకున్న అథర్వణ భద్రకాళి పిక్చర్స్ఎస్,

యూకే, కెనడా సహా 350కి పైగా థియేటర్లలో భారీ ఎత్తున విడుదల

సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా మానస శర్మ దర్శకత్వం

నిహారిక కొణిదెల నిర్మాణంలో భారీ అంచనాలతో రాబోతున్న చిత్రం

2026 ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సన్నాహాలు




యంగ్ హీరో సంగీత్ శోభన్ నటిస్తున్న కొత్త చిత్రం ‘రాకాస’పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ కీలక అప్డేట్ వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అథర్వణ భద్రకాళి పిక్చర్స్ సొంతం చేసుకుంది. అమెరికా, యూరప్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కలిపి ఏకంగా 350కి పైగా థియేటర్లలో ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఓవర్సీస్ పంపిణీలో మంచి పేరున్న ఈ సంస్థ ‘రాకాస’ను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ఇటీవల విడుదలైన ‘రాకాస’ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పటివరకు 1.8 మిలియన్లకు పైగా వ్యూస్‌తో యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లోని విజువల్స్, అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. టెక్నికల్‌గా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని గ్లింప్స్ స్పష్టం చేసింది. ఈ క్రేజ్ కారణంగానే ఓవర్సీస్‌లోనూ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడింది. ట్రేడ్ వర్గాల్లోనూ ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ నెలకొంది.‘మ్యాడ్’, ‘మ్యాడ్ స్క్వేర్’ వంటి వరుస విజయాల తర్వాత సంగీత్ శోభన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ‘రాకాస’పై యూత్‌లో ప్రత్యేక ఆసక్తి ఉంది. ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో సంగీత్ శోభన్‌తో ‘ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ’ వెబ్ సిరీస్‌ను తెరకెక్కించి విజయం అందుకున్న మానస శర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. అంతేకాకుండా, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో నటిస్తుండటం సినిమాకు అదనపు బలంగా మారింది.ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎడిటింగ్, సౌండ్ డిజైన్ వంటి తుది మెరుగులపై చిత్ర బృందం దృష్టి సారించింది. స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేశ్ కుమార్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా ‘రాకాస’ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# మహేష్ బాబు చేతుల మీదుగా ‘నాగబంధం’ టీజర్ లాంచ్..

## మైథలాజికల్ వండర్‌గా మూవీ




టాలీవుడ్‌లో మరో భారీ మైథలాజికల్ అడ్వెంచర్ రాబోతుంది. ‘నాగబంధం’ అంటూ ఈ సినిమా రాబోతుండగా.. అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా ‘వరల్డ్ ఆఫ్ నాగబంధం’ టీజర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశాడు అగ్ర కథానాయకుడు సూపర్ స్టార్ మహేష్ బాబు. మహాశివరాత్రి సందర్భంగా ఈ టీజర్‌ను విడువల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ చిత్రం గురించి దర్శకుడు అభిషేక్ నామా మాట్లాడుతూ.. ఇది కేవలం రాసుకున్న కథ కాదని, ఏ చరిత్ర పుస్తకాల్లోనూ లేని ఒక అద్భుతమైన గాథ అని తెలిపారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం, పూరీ జగన్నాథ ఆలయాల్లోని నిగూఢ రహస్యాలు, వాటిని రక్షించే ‘నాగబంధం’ అనే ఆధ్యాత్మిక శక్తుల నేపథ్యంతో 1750 కాలంలో సాగే కథగా ఇది తెరకెక్కుతుందని తెలిపాడు.పెదకాపు’ ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. జగపతి బాబు, మురళీ శర్మ, ‘ఖ+ఖీ’ ఫేమ్ గరుడ రామ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దాదాపు 100 కోట్ల భారీ బడ్జెట్‌తో, హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. కేవలం క్లైమాక్స్ సీక్వెన్స్ కోసమే మేకర్స్ 20 కోట్ల రూపాయలతో భారీ సెట్ నిర్మించడం విశేషం.



# ఎంగేజ్‌మెంట్ అయిన విషయం దాచిపెట్టిన హీరో..

## డేటింగ్ పేరుతో నన్ను మోసం చేశాడన్న మమతా మోహన్ దాస్

టాలీవుడ్ ప్రేక్షకులకు యమదొంగ సినిమాతో సుపరిచితురాలైన మమతా మోహన్‌దాస్ దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కేవలం హీరోయిన్‌గా మాత్రమే కాకుండా గాయని గా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. మలయాళ చిత్రసీమలో కెరీర్ ప్రారంభించిన ఆమె, తర్వాత తెలుగు--తమిళ భాషల్లోనూ వరుస అవకాశాలు అందిపుచ్చుకున్నారు. తెలుగులో యమదొంగతో పాటు కృష్ణార్జున, హోమం వంటి చిత్రాల్లో నటించి మంచి ఆదరణ పొందారు. స్వచ్ఛమైన నటన, అందమైన స్క్రీన్ ప్రెజెన్స్, మృదువైన గాత్రం ఈ మూడు కలయిక ఆమెకు ప్రత్యేకమైన క్రేజ్‌ను తీసుకొచ్చాయి.అయితే కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్న సమయంలోనే మమత వ్యక్తిగత జీవితంలో తీవ్రమైన సవాళ్లు ఎదురయ్యాయి.2009లో ఆమెకు మొదటిసారి క్యాన్సర్ నిర్ధారణ కావడం సినీ వర్గాలను షాక్‌కు గురిచేసింది. దీర్ఘకాల చికిత్స అనంతరం కోలుకుని మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చారు. కానీ 2013లో మరోసారి అదే వ్యాధి తిరగబెట్టింది. అంతేకాదు, ఆమెకు విటిలిగో (బొల్లి) సమస్య కూడా తలెత్తింది. వరుస ఆరోగ్య సమస్యలు ఎదురైనా ఆమె ధైర్యం కోల్పోలేదు. తన అనుభవాలను పంచుకుంటూ క్యాన్సర్ సర్వైవర్‌గా అనేక మందికి ప్రేరణగా నిలిచారు. కొంత విరామం తర్వాత 2023లో విడుదలైన రుద్రాంగి సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి తన రీ-ఎంట్రీని గుర్తుండిపోయేలా చేసుకున్నారు.ఇటీవల ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మమతా, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక విషయాలను బహిరంగంగా పంచుకున్నారు.ముఖ్యంగా ప్రేమ, డేటింగ్ విషయాల్లో ఎదురైన చేదు అనుభవాలు అభిమానులను కదిలించాయి.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com